www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
శుక్రవారం 27, జూన్, 2025 | పేజీలు :12





## నాడు తిట్టినవాడే నేడు ప్రియమైన సీఐ.. ఇసుక దందాలో పార్టనర్!

02



## అమరావతిలో పలు నిర్మాణాలకు టెండర్లు ఖరారు!

02



## హైవేలపై ఇక అంతా అదే చూసుకుంటుంది!

03



## సింగయ్య మృతి కేసులో వైసీపీ భారీ స్కెచ్!

05

# ఎర్రప్ప.. ఇదేందప్పా!

- నకిలీ ఈస్టాంప్ వ్యవహారంపై రాష్ట్ర వ్యాప్త చర్చ
- నకిలీ ఈస్టాంప్ స్కామ్‌లో భారీగా సంపాదించిన ఎర్రప్ప
- ఎర్రప్ప, భార్య బ్యాంకు ఖాతాల్లో కోటికి పైగా నగదు
- రూ.లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం..?
- ఇంటర్ చదివి.. మీసేవా కేంద్రం ఏర్పాటు
- నకిలీ జనన, మరణ, ఆధార్, పట్టాదారు పుస్తకాలూ తయారీ
- రెవెన్యూ సిబ్బంది, అధికారులతోనూ సాన్నిహిత్యం
- ఎర్రప్పకు సన్నిహితులైన టీచర్లనూ విచారిస్తున్న పోలీసులు
- సిట్ ఏర్పాటుకు ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా ఎండీ వినతి

**టీపీఎన్, అనంతపురం:**



కళ్యాణదుర్గంలో మీసేవా కేంద్రాన్ని నిర్వహిస్తూ.. నకిలీ ఈస్టాంపుల కుంభకోణానికి తెరలేపిన బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవా బాబు వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. 2019లో మీసేవా కేంద్రం పెట్టి.. కేవలం ఆరేళ్లలో రూ.కోట్లకు పడగలెత్తినట్లు పోలీసులు గుర్తించారు. ఆయన భార్య బ్యాంకు ఖాతాల్లో కోటికి పైగా నగదు ఉన్నట్లు తేలడాన్ని బట్టి అతడి అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా కంపెనీ ఆడిట్‌తో వెలుగులోకి వచ్చిన ఈ కుంభకోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నకొద్దీ ఎర్రప్ప బాగోతాలు బయటపడుతున్నాయి.

**13 వేల ఈ-స్టాంపుల విక్రయం**

ఎర్రప్ప తన భార్య కట్ట భార్గవి పేరుతో స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ నుంచి 2020లో ఈస్టాంపుల విక్రయ

**మిగతా 2వ పేజీలో..**

# అఖండ గోదావరికి అట్టహాసంగా అంకురార్పణ!

- దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టుకు శ్రీకారం
- రూ.140 కోట్లతో కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**టీపీఎన్, రాజమండ్రి:**




అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి అట్టహాసంగా అంకురార్పణ జరిగింది. దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా రాజమండ్రి నగరం, చుట్టుపక్కల ప్రాంతాలను తీర్చిదిద్దేందుకు అఖండ గోదావరి ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు ప్రారంభించింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం, కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిలకించారు. అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. పుష్కర ఘాట్ వద్ద రూ.94.44 కోట్ల వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్ట్‌ను చేపట్టారు. సుమారు రూ.140 కోట్లతో మూడు కీలక అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ శ్రీకారం చుట్టారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల పాత రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది.

**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.**

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం ,డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయలకు జన్మనిచ్చిన నేల గోదావరి తీరమని చెప్పారు. రూ. 430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని,

**మిగతా 2వ పేజీలో..**

# ఇక్కడ ప్లాట్లు కొంటె పాట్లే!

- రెరా, రుడా అనుమతులు లేకపోయినా యథేచ్ఛగా రిజిస్ట్రేషన్లు
- రియల్ బ్రోకర్స్ వలలో చిక్కుకుంటే అంతే సంగతులు..!
- ఏజంట్లకు గోవా, మలేషియా ట్రిప్పులు..!
- కొనుగోలుదారులకు గోదావరిలో మునకలు

**టీపీఎన్, తూర్పుగోదావరి జిల్లా :**



రంగంపేట మండలం వడిసలేరులో సుమారు 12 ఎకరాల్లో లేఅవుట్ వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. అయితే సదరు భూమికి సంబంధించిన రుడా, రెరా, పంచాయితీ అనుమతులపై అధికారులను సంప్రదిస్తే అసలు నిజాలు బయటపడ్డాయి. అసలు ఈ లేఅవుట్‌కు పూర్తి స్థాయిలో అనుమతులు రాలేదని తెలిసింది. ఇటీవలే ఈ లేఅవుట్‌కు సమీపంలోని ప్రభుత్వానికి చెందిన చెరువులో మట్టిని, సమీపంలో ఉన్న గ్రావెల్ని అనధికారికంగా ఎటువంటి బిల్లులు లేకుండా తవ్వి తరలించి కప్పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అసలు బండారం బయటపడింది. సదరు లేఅవుట్ యజమాని అనుమతుల విషయాన్ని కప్పిపుచ్చడంతో కొనుగోలుదారులు మోసపోతున్నారు. ఇదిలా ఉండగా కమీషన్లకు కక్కుర్తిపడుతున్న రియల్ బ్రోకర్లు తమ స్వలాభం కోసం వాస్తవాలను కప్పిపుచ్చి అనధికారల లేఅవుట్ ప్లాట్లను అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో టార్గెట్ పూర్తిచేసిన ఏజెంట్లను లేఅవుట్ యజమానులు గోవా, మలేషియా ట్రిప్పులకు పంపితే.. అనుమతి లేని ప్లాట్లు కొనుగోలు చేసిన కొనుగోలుదారులు గోదావరిలో మునకలు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒకవైపు రియల్ వ్యాపారం విస్తరిస్తోంది. కూటమి ప్రభుత్వంలో అనుమతులు సులభతరం చేయడంతో కొత్తగా అనేక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ఏర్పడుతున్నాయి. రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం తదితర మండలాల్లో పెద్ద సంఖ్యలో లేఅవుట్లు వెలుస్తున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు తీసుకోకుండా స్థలాలు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. పట్టణాభివృద్ధి సంస్థల నుంచి లేఅవుట్లకు అనుమతులు తీసుకుని రెరాలో కాంప్లెషన్ చేయించుకోని వారు కొందరైతే.. అసలు అనుమతులే తీసుకోకుండా స్థలాలు విక్రయిస్తున్నవారు మరికొందరు. తూర్పు గోదావరి జిల్లాలోని అనేక మండలాల్లో ఇలాంటి బెడద ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో ఏటా 500కు పైగా లేఅవుట్లకు అనుమతులు తీసుకుంటే మరో 200 వరకు అనుమతులు లేకుండా ఏర్పడుతున్నాయని అంచనా. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం లేఅవుట్లలో రోడ్ల వెడల్పును 12 మీటర్ల నుంచి 3 మీటర్లకు తగ్గించింది. సింగిల్ విండో విధానంలో అనుమతులిచ్చేలా ఏర్పాట్లు చేసింది. రుసుములు వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కల్పించింది. అయినా.. పలు చోట్ల లేఅవుట్లకు అనుమతులు తీసుకోకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నారు.

**ఏజెంట్లకు గోవా, మలేషియా ట్రిప్పులు..!**

లేఅవుట్ వేసే యజమాని అన్ని అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవడం పరిపాటి. అయితే కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు లేఅవుట్ వేసే యజమానిని ముందస్తుగా సంప్రదిస్తారు. అన్ని అనుమతులు ప్రకటించండి... మేము చూసుకుంటామంటూ మాయమాటలు చెబుతారు. ఏజంట్ల మాటలు విని అనుమతులు లేకుండానే ప్రీవెంచర్ల పేరుతో ప్లాట్లు అమ్మేందుకు తెరలేపుతున్నారు. వాస్తవానికి 10 ఎకరాల్లో లేఅవుట్ వసే యజమాని ముందుగా 5 ఎకరాలకు అనుమతులు పొందితే.. అనుమతి లేని మిగిలిన 5 ఎకరాలను కూడా అనుమతులు ఉన్నాయని బ్రోకర్లు నమ్మించి కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. రాజమండ్రి రూరల్, రాజానగరం పరిసర ప్రాంతాల్లో ఏళ్ల తరబడి లేఅవుట్స్‌కు అనుమతులు రాకుండా ఉన్నాయంటే బ్రోకర్లు ఏ స్థాయిలో మోసం చేస్తున్నారో స్పష్టమౌతుంది. ఇదిలా ఉండగా లేఅవుట్స్‌కు అనుమతులు లేని ప్లాట్లు అమ్మిన బ్రోకర్లకు సింగపూర్, మలేషియా, గోవా ప్రాంతాలకు విహార యాత్రలకు పంపిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ప్రీ వెంచర్ పేరుతో అనుమతులు లేని ప్లాట్లు అమ్మిన బ్రోకర్లు విహార యాత్రలు చేస్తుంటే.. ప్లాట్లు కొని మోసపోయిన కొనుగోలుదారులు గోదావరిలో మునకలు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే రియల్ బ్రోకర్లు చెప్పే మాటలు వింటే కొనుగోలుదారులకు తిప్పలు తప్పవంటున్నారు.

**అనుమతులు తీసుకోకపోతే చర్యలు తప్పవు : అధికారులు**

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. పలు ఫిర్యాదులపై ఇప్పటికే విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని అనుమతులు ఉన్న ప్రాజెక్టుల్లోనే స్థలాలు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. తక్కువ ధరకు ఇచ్చారనో, ఆఫర్లలో వచ్చిందనో కొంటే తర్వాత ఇబ్బంది పడతారని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణాలకు పట్టణ స్థానిక సంస్థల్లో అనుమతులివ్వరని.. గృహ నిర్మాణానికి బ్యాంకులు కూడా రుణాలివ్వవని అధికారులు చెబుతున్నారు.

**కొనుగోలుదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!**

పట్టణాభివృద్ధి సంస్థల నుంచి అనుమతి, రెరా కొనుగోలు ఉన్న టేఅవుట్లలోని స్థలాలను తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్లాట్లు విక్రయించే వ్యాపారుల నుంచి లేఅవుట్ నమూనా పత్రం తీసుకుని సంబంధిత పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయ ప్రణాళికను పరిశీలించాలి. ఏపీ రెరా వెబ్‌సైట్‌ను పరిశీలించడం ద్వారా ప్రాజెక్టుకు అనుమతి ఉందో, లేదో తెలుసుకోవచ్చు. కనీసం 10-13 ఏళ్లకు ఇన్‌కంబ్‌రెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) తీసుకోవడం ద్వారా స్థలంపై బ్యాంకు రుణాలు, కేసులు ఉన్నాయా..? లేదా..? అనేది తెలుస్తుంది. లేఅవుట్లో రోడ్లు, కాలువలు, నీటి వసతి ఇతర మౌలిక సదుపా యాలు పరిశీలించాలి. బ్యాంకింగ్ మార్గంలో డబ్బు చెల్లించి రశీదు తీసుకోవాలి.



## నాడు తిట్టినవాడే నేడు ప్రియమైన సీఐ ..
# ఇసుక దందాలో పార్టనర్!

**టీపీఎన్, అమరావతి :**

ధవళేశ్వరం.. గోదావరి ఒడ్డు. అక్కడే పది ఇసుక ర్యాంపులున్నాయి. అందుకే అక్కడ జోరుగా ఇసుక లోడింగ్ నడుస్తోంది. అయితే నడిపించేది మాత్రం వాసిరెడ్డి బాబీ, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారికి ప్రధాన అనుచరుడు. అంతా ఆయనే చూసుకుంటున్నాడని చెబుతున్నారు. బాబీకి రైట్ లెఫ్ట్ మాత్రం సీఐ గణేష్ అని చెప్పుకుంటున్నారు. ధవళేశ్వరం సీఐగా పని చేస్తున్న గణేష్ ఇసుక అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్నారని కొందరు.. కాదు ఆయన కూడా పార్టనరే అని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. సరే రాష్ట్రంలో ఇలా చాలా చోట్ల నడుస్తుంది కదా.. ఏంటి ఇక్కడ స్పెషాలిటీ అని ప్రశ్న రావొచ్చు. కాని స్పెషాలిటీ ఉంది.

సీఐ గణేష్ గతంలో ఇక్కడే ఎస్ఐగా కూడా పని చేశారు. తర్వాత రాజమండ్రిలో చేశారు. ఆయన అక్కడ సీఐగా ఉండగానే చంద్రబాబు అరెస్ట్ జరిగింది. ఆ రోజు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ వాళ్లు నిరసనలు చేస్తుంటే.. ఎవరూ అనలేని..వినలేని బూతులతో చంద్రబాబును తిడుతూ సీఐ గణేష్ వీరంగం వేశారని నాడు టీడీపీ వాళ్లే చెప్పారు. ఆయన అన్న మాటలు చెప్పారు గాని.. మేం రాయలేకపోతున్నాం. నాడు ఎన్టీఆర్ విగ్రహానికి దండ వేస్తుంటే కూడా అలాంటి మాటలే మాట్లాడారని అంటున్నారు. పక్కా వైసీపీ మనిషిగా ఐదేళ్లు చెలరేగిపోయిన సీఐ గణేష్ నేడు అదే టీడీపీ ఎమ్మెల్యేగా ప్రియమైనవాడిగా ఎలా మారాడని జనం ఆశ్చర్యపోతున్నారు.

దీనికి ఒకటే కారణం. పేమెంట్ అని ఆరోపిస్తున్నారు. చాలా చోట్ల సీఐల పోస్టింగులకు ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకున్నది బహిరంగ రహస్యమే. ఇక్కడ బుచ్చయ్య చౌదరి కూడా అదే పని చేశారని ఆరోపణలు వినపడుతున్నాయి. చంద్రబాబును తిట్టినవాడు అయినా.. వైసీపీకి ఓపెన్ గా పని చేసినవాడు అయినా కూడా పేమెంట్ చేశాడు కాబట్టి అతనికి పోస్టింగ్ ఇచ్చేశారనేది ఆరోపణ. ఆ సీఐ కూడా దానికి తగ్గట్టుగా ఇప్పుడు బుచ్చయ్య చౌదరి గారి కోసమే పని చేస్తున్నాడని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే అనుచరుడు వాసిరెడ్డి బాబీ ఎలా చెబితే అలా చేస్తున్నాడని.. ఇద్దరూ కలిసి ఎంచక్కా ఇసుక వ్యాపారం నడిపిస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి.

టీడీపీ అనుకూల మీడియాలోనే ఇలాంటి ఆరోపణలు చాలా వస్తున్నాయి. వైసీపీకి అనుకూలంగా పని చేసిన అధికారులనే మళ్లీ అందలం ఎక్కిస్తున్నారంటూ వార్తలు వేస్తున్నారు. అయితే ఇలా డైరెక్టుగా టీడీపీ వాళ్ల ముందే చంద్రబాబును ఘోరంగా తిట్టిన సీఐనే దగ్గరకు తీసుకోవడాన్ని .. స్థానిక టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. డిపార్టుమెంటులో సైతం గణేష్ కు యాంటీ ఫ్యాన్స్ ఎక్కువ అంటున్నారు.



## అమరావతిలో పలు నిర్మాణాలకు
# టెండర్లు ఖరారు!

- **ఇంటిగ్రేటెడ్ సెక్రటేరియట్, హెచ్‌వోడీ కార్యాలయాల టెండర్లు దక్కించుకున్న ఎన్‌సీసీ**
- **రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్ నిర్మాణం**
- **రూ.1487.11 కోట్ల వ్యయంతో హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ పనులు**

**టీపీఎన్, అమరావతి :**

రాజధాని అమరావతి అభివృద్ధికి కీలక అడుగులు పడుతున్నాయి. రాజధాని నుంచి రాష్ట్ర పరిపాలనకు కావాల్సిన నిర్మాణాలను ప్రభుత్వం వేగంగా చేపడుతోంది. పలు కంపెనీల స్థాపనకు ఆయా సంస్థలకు అనుమతులు జారీ చేసింది. భారీ నిర్మాణాలకు సైతం టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. ఇప్పటికే మరికొన్ని నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అయితే రాష్ట్ర సచివాలయాన్ని మరింత మోడ్రన్‌గా కొత్త నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా టెండర్లు ఆహ్వానించడంతో చాలా సంస్థలు బిడ్లు దాఖలు వేశాయి. టెండర్లను పరిశీలించిన ప్రభుత్వం.. ఇంటిగ్రేటెడ్ సచివాయం నిర్మాణంలో భాగంగా హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం కోసం తాజాగా టెండర్లు ఖరారు చేసింది. ఎల్ 1గా నిలిచిన సంస్థల బిడ్లను ఆమోదించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంటిగ్రేటెడ్ ఏపీ సెక్రటేరియట్, హెచ్‌ఓడీ కార్యాలయాల నిర్మాణ టెండర్లను ఎన్‌సీసీ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థ రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్‌ను నిర్మించనుంది. ఇంటిగ్రేటెడ్ సచివాలయంలోని 1, 2 హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ పనులను షాపూర్ జీ పల్లోంజి సంస్థ దక్కించుకుంది. రూ.1487.11 కోట్ల వ్యయంతో ఈ టవర్ల నిర్మాణ పనులు చేపట్టనుంది. ఇంటిగ్రేటెడ్ సచివాలయంలోని 3, 4 హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణ పనులను లార్సెన్ అండ్ టౌబ్రో లిమిటెడ్ దక్కించుకుంది. రూ.1303.85 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టనుంది. ఎల్ 1 బిడ్డర్లకు ప్రతిపాదిత పనులు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ టెండర్ల ఖరారుతో త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికార యంత్రాంగం చెబుతోంది. అమరావతి అభివృద్ధిలో రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ సచివాలయం కూడా ఓ భాగం అవుతుందని అంటున్నారు.

# ఈ ఏడాదిలోనే అందుబాటులోకి భోగాపురం!

- **ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**
- **అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం**
- **విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం ఎయిర్‌పోర్టులు పూర్తిస్థాయిలో అభివృద్ధి**
- **విజయవాడ- అమరావతి మధ్య అర్బన్ వాటర్ మెట్రో ఏర్పాటు**



**టీపీఎన్, విజయవాడ:**

స్వర్ణాంధ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. స్వర్ణ ఆంధ్ర విజన్ ప్రకారం రాష్ట్ర లాజిస్టిక్స్ పాలసీని సవరించామని తెలిపారు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. మారిటైమ్ పారిశ్రామిక క్లస్టర్ అభివృద్ధి కోసం మార్గదర్శకాల తయారీ భూముల కేటాయింపు విధివిధానాలు, లీజు విధానం రూపకల్పన జరుగుతోందని చెప్పారు. పోర్టులన్నీ అనుసంధానం అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రూపురేఖలే మారిపోతాయని అభిప్రాయపడ్డారు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి. వచ్చే మూడేళ్లకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్గత జలమార్గాలు అవకాశాలు అనే అంశంపై పారిశ్రామికవేత్తలు, భాగస్వాములతో విజయవాడలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణాలు ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో.. ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు.

భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించామన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్రప్రభుత్వ సాయంతో ఏపీ ఫైబర్ నెట్‌ని పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్‌లను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

978 కిలోమీటర్ల జాతీయ జలమార్గాలు, 57 నదులతో భారతదేశంలో అత్యంత జలసంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉండటం మనకు గర్వకారణమన్నారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. విజయవాడ అమరావతి మధ్య అర్బన్ వాటర్ మెట్రో ఏర్పాటు, ముక్త్యాల మచిలీపట్నం పోర్టు వరకు పోర్టు అనుసంధానం, ముక్త్యాల కాకినాడ పోర్ట్ వరకు పోర్టు అనుసంధానం చేసేందుకు ప్రణాళికలు రూపొందిమచ్చారు. శ్రీశైలం - నాగార్జునసాగర్ డ్యామ్, పోలవరం పోచవరం, శ్రీశైలం - అక్కమహాదేవి గుహాలు మధ్య నదీ విహారయాత్రల కోసం చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న లోతట్టు జలమార్గాల ద్వారా సంవత్సరానికి 8 మిలియన్ టన్నుల సరుకును తరలిస్తున్నామని వెల్లడించారు. కడప, ముక్త్యాల, జగ్గయ్యపేటలలో సిమెంట్, విద్యుత్ ప్లాంట్లకు వ్యూహాత్మక అనుసంధానాలతో, మనం దీనిని ఏటా 14 మిలియన్ టన్నులకు పెంచడం, రహదారులపై ఒత్తిడిని తగ్గించడం, లాజిస్టిక్‌ల ఖర్చు తగ్గిస్తోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అసలైన మల్టీమోడల్ కారిడార్‌లను అభివృద్ధి చేస్తోందన్నారు. పరిశ్రమలకు లోతట్టు ప్రాంతాల నుంచి ప్రపంచ మార్కెట్లకు సజావుగా అనుసంధానం చేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ అజెండా ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో ఫిషింగ్ హర్బర్ రూ. 288.80 కోట్ల అంచనా వ్యయంతోను, పూడిమడక ఫిషింగ్ హర్బర్ రూ. 395.53 కోట్ల అంచనా వ్యయంతో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారని మంత్రి జనార్దనరెడ్డి తెలిపారు. రామాయపట్నం, మచిలీపట్నం, మూలాపేట, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హర్బర్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హర్బర్ పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. ఉప్పాడ ఫిషింగ్ హర్బర్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం దుగ్గిరాజపట్నం ఓడరేవు వ్యూహాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని చెప్పారు. వచ్చే మూడేళ్లలో పూడిమడక, బుడగట్లపాలెం, బియ్యపుతిప్ప, కొత్తపట్నం ఓడరేవులు, ఐదు ఫిషింగ్ హార్బర్ల ఫేజ్ 2 నిర్మాణం నిర్వహణ పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఆరు షిప్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణం, నిర్వాహణ పూర్తి చేస్తామన్నారు. ఇందులో చింతపల్లి, భీమిలి, రాజయ్యపేట, దొండవాక, ఉప్పలంక, రాయదరువు ఉన్నాయన్నారు. అనకాపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ గ్రీన్‌ఫీల్డ్ క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

# ఎర్రప్ప.. ఇదేందప్పా!

**మొదటిపేజీ తరవాయి**

లైసెన్సు తీసుకున్నాడు. కళ్యాణదుర్గం పట్టణంలో వీరికి మాత్రమే ఈస్టాంపుల లైసెన్సు ఉంది. తనకున్న పరిచయాలతో ఈస్టాంపులను ఇష్టానుసారంగా అమ్మేశాడు. రూ.100 నుంచి రూ.200 ఈస్టాంపులను ఫొటోషాప్‌లో ట్యాంపరింగ్ చేసి ఒక్కొక్కటి రూ.లక్ష వరకు అమ్మినట్లు సమాచారం. బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్లకు స్టాంప్ డ్యూటీని చెల్లించేందుకు ఈస్టాంప్‌లను వినియోగిస్తారు. రూ.100 విలువైన స్టాంపులకు ఫొటోషాప్‌లో అదనంగా సున్నాలు జోడించి.. అవసరమైన వారికి రూ.లక్షకు విక్రయించేవాడు. గడచిన నాలుగేళ్ల వ్యవధిలో సుమారు 13 వేల ఈస్టాంపులను అమ్మి కోట్లాది రూపాయాలు అక్రమ మార్గంలో సంపాదించినట్లు పోలీసులు గుర్తించారు.

ఎర్రప్పకు అత్యంత సన్నిహితంగా ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయులను పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. కీలకమైన రెవెన్యూ అధికారులనూ విచారించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎర్రప్ప, ఆయన భార్య భార్గవి బ్యాంకు ఖాతాల్లో రూ.కోటికి పైనే నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రూ.లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎర్రప్ప మీసేవా కేంద్రంలో పనిచేస్తున్న కంబదూరు మండలానికి చెందిన ఓ వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఇదే మీసేవా కేంద్రంలో పనిచేస్తుండగా, అతడి బ్యాంకు ఖాతా ద్వారా చాలా లావాదేవీలు జరిగినట్లు సమాచారం. నకిలీ ఈస్టాంపులు తీసుకుని మోసపోయినవారు ఒక్కొక్కరుగా పోలీసులు దగ్గరకు క్యూ కడుతున్నారు.

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన ఎర్రప్పది సామాన్య రైతు కుటుంబం. ఇంటర్ చదివాడు. కంప్యూటర్ నేర్చుకుని ఆపరేటర్‌గా చిన్నచిన్న పనులు చేసుకునేవాడు. 2019లో కళ్యాణదుర్గం తహసీల్దారు కార్యాలయం ఎదుట మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. కీలకమైన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుని, అక్రమ మార్గంలో ఎదుగుతూ వచ్చాడు. అక్రమ సంపాదనే ధ్యేయంగా ఈస్టాంపుల టాంపరింగ్ ప్రారంభించాడు. మీసేవా కేంద్రంలో ఎర్రప్ప కొన్నేళ్లపాటు ఆధార్ కేంద్రాన్ని నడిపాడు. ఈ క్రమంలో నకిలీ ధ్రువపత్రాలను వినియోగించి నకిలీ ఆధార్ కార్డులను సైతం సృష్టించాడు. దీంతో అధికారులు అతని ఆధార్ కేంద్రాన్ని మూసివేయించారు. నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను భారీగా తయారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ గతంలోనే బయటపడినా, అధికారులు.. తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారు.

**మేం బాధితులం.. బాధ్యులం కాదు : ఎస్ఆర్‌సీ ఎండీ**

నకిలీ స్టాంపుల స్కామ్‌పై తామే మొదట పోలీసులకు ఫిర్యాదు చేశామని ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అమిలినేని యశ్వంత్ అన్నారు. ఈ వ్యవహారంలో తాము బాధితులమని, బాధ్యులం కాదని స్పష్టం చేశారు. ఆ సంస్థ ఆడిటర్ బాలాజీ, జీఎం సతీష్‌తో కలిసి బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోయ ఎర్రప్ప.. తనభార్య భార్గవి పేరిట మీసేవా కేంద్రాన్ని నడుపుతున్నారని, వారు స్టాంప్ పేపర్లను టాంపరింగ్ చేసి తమను మోసగించారని వాపోయారు. తాము రూ.లక్ష ఇస్తే.. వారు రూ.100 స్టాంప్‌ను రూ.1,00,000 స్టాంప్‌గా మార్చి తమకు ఇచ్చారని ఆరోపించారు. ఈ విషయం తమ సంస్థ అంతర్గత ఆడిట్‌లో బయటపడడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కానీ, కొన్ని మీడియా సంస్థలు తాము స్టాంప్ డ్యూటీ ఎగ్గొట్టడానికి ఇలా చేయించామని ఆరోపణలు చేస్తున్నాయని.. రూ.లక్ష ఎగ్గొడితే తాము బ్యాంకు ద్వారా ఎందుకు పేమెంట్ చేస్తామని ప్రశ్నించారు.

ఎర్రప్ప నుంచి గత రెండేళ్లలో 463 స్టాంప్ పేపర్లు కొన్నామని, వాటి విలువ రూ.23 లక్షలు అని తెలిపారు. అందులో రూ.100, రూ.5 వేలు, రూ.7 వేల విలువైన స్టాంపులు సరిగానే ఉన్నాయని చెప్పారు. కానీ రూ.లక్షల విలువైన స్టాంప్ పేపర్లలో కొన్ని అవకతవకలు చేశారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శింగనమల, గుంతకల్లు, హిందూపురం, అనంతపురం, కళ్యాణదుర్గం.. ఇలా అనేక ప్రాంతాల్లో తమ సంస్థ ఈస్టాంపులను కొనుగోలు చేస్తూ ఉంటుందన్నారు. అయితే ఎక్కడా ఇలాంటివి జరగలేదని, కళ్యాణదుర్గంలోనే ఈ సమస్య తలెత్తిందన్నారు. తమ సంస్థ 27 ఏళ్ల క్రితం పుట్టిందని, ఎక్కడా ఎలాంటి మచ్చ లేదని స్పష్టం చేశారు. కానీ, తమ సంస్థ పేరిట ఉన్న బ్లాంక్ స్టాంప్ పేపర్‌ను వాడుకుని కొన్ని మీడియా సంస్థలు, చానళ్లు బురద చల్లాలని చూస్తున్నాయని ఆరోపించారు. నకిలీ స్టాంపుల స్కామ్ దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేయాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు.



# అఖండ గోదావరికి అట్టహాసంగా అంకురార్పణ!

**మొదటిపేజీ తరువాయి**

ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రం సహకారం**

డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామన్నారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చు అన్నారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో రాజమండ్రి పుష్కర ఘాట్ వద్ద పోలీసులు ప్రతిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు






# రాష్ట్రంలో పచ్చదనం పెంచడమే లక్ష్యం : డిప్యూటీ సీఎం పవన్

- అటవీశాఖ శిక్షణా కేంద్రంలో శాశ్వత భవనానికి శంకుస్థాపన

**టీపీఎన్, రాజానగరం :**

రాష్ట్రంలో 23 శాతం భూ భాగం పచ్చదనంతో కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి దిశగా అడుగులు వేయడం జరుగుతోందనీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక దివాన్ చెరువు అటవీ శాఖ శిక్షణా కేంద్రంలో శాశ్వత భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరంలో అటవీ అకాడమీ శిక్షణ కేంద్రం శాశ్వత భవనానికి రూ.18 కోట్లతో శంకుస్థాపన చెయ్యడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం పచ్చదనం కలిగిన ప్రాంతాల్ని అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 23 శాతం వరకు పెంచాలనే సంకల్పంతో క్యాబినెట్‌లో ప్రత్యేకంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ, అందులో భాగంగా తొలిదశలో అందులో 50 శాతం మేరకు లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. రాజమహేంద్రవరంలో రూ. 18 కోట్ల 34 లక్షలతో శాశ్వత శిక్షణా భవనానికి శంకుస్థాపన చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా అడవులు స్థిరంగా నిర్వహించడానికి, పచ్చదనం పెంచడంపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి భారీ వర్ష సూచన.. మూడు రోజులు ఈ జిల్లాల్లో కుండపోత!

**టీపీఎన్, అమరావతి :**

రాష్ట్రంలో రానున్న మూడు, నాలుగు రోజుల పాటు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఇప్పటికే బంగాళాఖాతం దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో పాటు మరో ద్రోణి విస్తరించి ఉందని వెల్లడించింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజులు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన భారీ వర్షాలు, 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. విశాఖపట్నం, అనకాపల్లి, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# హైవేలపై ఇక అంతా అదే చూసుకుంటుంది!

- నేషనల్ హైవేలపై ఏఐ టెక్నాలజీ వినియోగం
- హద్దు దాటితే వాహనదారులకు హెచ్చరికలు
- టోల్ గేట్‌ల నుంచి హైవే మొత్తం ఏఐతో నిఘా

**కృష్ణకుమార్, టీపీఎన్ స్పెషల్ డెస్క్ :**

ఇప్పుడు ప్రపంచం మొత్తం కూడా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (AI) చుట్టే తిరుగుతోంది. చివరికి ఆటోమోటివ్ సెగ్మెంట్‌లో సైతం ఏఐ దూసుకొచ్చేసింది. సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు అందుబాటులోకి రావడమే దీనికి నిదర్శనం. ఊహకు కూడా అందని విధంగా డ్రైవరే అక్కర్లేని కార్లు రోడ్ల మీదికి వచ్చేస్తోన్నాయి. ఏఐ డ్రైవర్ రోల్‌ను పోషిస్తోంది. మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ ఆధారంగా పనిచేసే ఏఐ అల్గోరిథమ్స్ డ్రైవర్ సీటును ఆక్రమిస్తోన్నాయి. మనుషుల ప్రమేయం లేకుండా సెన్సార్ డేటాను అర్థం చేసుకోవడం, వస్తువులను గుర్తించడం, రూట్ ప్లాన్ రూపొందించుకోవడం, సంక్లిష్ట వాతావరణంలో కూడా కారును నావిగేట్ చేయడానికి ఈ అల్గోరిథమ్స్ ఉపయోగపడతాయి. రియల్‌టైమ్ సెన్సార్ డేటా ఇందులో కీలకం.

ఇప్పుడు ఇది మరింత విస్తరించింది. జాతీయ రహదారులపై వాహనాల రాకపోకల్లోనూ ఆర్టిఫీషియల్




ఇంటెలిజెన్స్ అడుగు పెట్టింది. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్‌ను ద్వారకా ఎక్స్ ప్రెస్ వేపై ప్రవేశపెట్టింది జాతీయ రహదారుల సంస్థ (NHAI). 2023లో ఎన్ హెచ్ఏఐ రూపొందించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది. ద్వారకా ఎక్స్ ప్రెస్ పై ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతలో ఇదొక విప్లవాత్మకంగా అభివర్ణించింది. వాహనాల రద్దీ క్రమబద్ధీకరించడం, ప్రమాదాలను నివారించడంలో ఓ ముందడుగు పడిందని ఎన్ హెచ్ఏఐ పేర్కొంది.

ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ (IHMCL) ఈ ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ద్వారకా ఎక్స్ ప్రెస్ వేపై తొలిదశలో మొత్తం 56.46 కిలోమీటర్ల వరకు మేర ఇది కవర్ అవుతుంది. క్రమంగా మిగిలిన జాతీయ రహదారులకు దీన్ని విస్తరించే అవకాశం ఉంది.

రియల్ టైమ్ డేటా, ఆటోమేటెడ్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా ప్రమాదాలను తగ్గించి, వాహనాల రాకపోకలను మరింత మెరుగుపరిచే సామర్థ్యం ఈ టెక్నాలజీకి ఉందని ఎన్ హెచ్ఏఐ తెలిపింది. రోడ్డు ప్రమాదాలను సగానికి పైగా తగ్గించడానికి కేరళ ప్రభుత్వం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలను ఉపయోగించడానికి చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇదే తరహాలో ఢిల్లీ ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ITMS) ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షించడానికి 3డీ రాడార్ ఆధారిత కెమెరాలను ఉపయోగిస్తోంది. ఇది ప్రజలకు మరింత భద్రత కల్పించడానికి, ప్రమాదాలను నివారించడానికి ఈ అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగపడుతోంది. రాబోయే కొద్దిరోజుల్లో అన్ని హైవేలపై ఏఐ టెక్నాలజీ ఉపయోగించేందుకు అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కీలక పరిణామం

- ఇవాళ బ్లాస్ట్ ఫర్నేస్ 3ని పున:ప్రారంభం
- బ్లాస్ట్ ఫర్నేస్ 3ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**టీపీఎన్, విశాఖ:**

స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలక పరిణామం చోటుచేసుకోబోతుంది. స్టీల్ ప్లాంట్ లో బ్లాస్ట్ ఫర్నేస్ 3 ని పున:ప్రారంభించేందుకు కేంద్రం అన్ని చర్యలు చేపట్టింది. ఇవాళ బ్లాస్ట్ ఫర్నేస్ 3ని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ప్రారంభిస్తారు. సంయుక్త కార్యదర్శి దయానంద ఇప్పటికే విశాఖకు చేరుకున్నారు. గతంలో ముడి సరుకులు లేనందువల్లే బ్లాస్ట్ ఫర్నేస్ 3ని మూసివేశారు. ఇప్పుడు రెండు నెలలకు సరిపడా మాత్రమే నిల్వలు ఉన్నాయని చెబుతున్నారు కార్మికులు. రెండు నెలల తర్వాత పరిస్థితి ఎంటనే దానిపై యాజమాన్యం నుంచి క్లారిటీ రాలేదు. 9వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా బ్లాస్ట్ ఫర్నేస్ 3ని పున: ప్రారంభిస్తోంది యాజమాన్యం. మూడు ఫర్నేస్ అందుబాటులోకి వస్తే దాదాపు 20నుంచి 21వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. చాలా రోజులుగా మూసివేసిన బ్లాక్ ఫర్నేస్ 3 పున: ప్రారంభాన్ని ఓవైపు స్వాగతిస్తూనే.. మరోవైపు యంత్రాలు ఏమాత్రం పనిచేస్తాయనేదానిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే 73లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన RINLలో బ్లాస్ట్ ఫర్నేస్‌లది కీలక భూమిక. ఇక్కడ గోదావరి, కృష్ణ, అన్నపూర్ణ పేరుతో కొలిమిలు కొలువైనాయి. వీటిలో బీఎఫ్ 1&2 నిర్వహణలో వుండగా, రా మెటీరియల్ కొరత, ఆర్థిక నష్టాలు కారణంగా మూడవ యూనిట్ మూలనపడింది. ఈ దిశగా బ్లాస్ట్ ఫర్నేస్ 3ని పునరుద్ధరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దీంతో ఇవాళ అన్నపూర్ణ యూనిట్ ప్రారంభించే సన్నాహాలు మొదలయ్యాయి. గత మూడు నెలలుగా వరుస లాభాలను నమోదు చేస్తున్న RINLకు ఇది చాలా కీలకమైన సమయంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. పూర్తి స్థాయి ఉత్పత్తి ద్వారా విశాఖ ఉక్కు పునర్వైభవం సాధించగలిగితే సెయిల్‌లో విలీనం చేసేందుకు అవకాశాలు మెరుగుపడతాయి.








# రూ.9 వేల కోట్ల అప్పు కోసం.. 1,91,000 కోట్ల గనుల తాకట్టు: జగన్

**టీపీఎన్, అమరావతి :**

ఏపీలో చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులు చేయడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి..? అని డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు. చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది. ఏపీఎండీసీ ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు. రూ. 5,526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు. గతంలోనే ఈ రాజ్యాంగ ఉల్లంఘనపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ ఏపీఎండీసీ ద్వారా మళ్లీ అప్పులు చేశారు. రానున్న రోజుల్లో మళ్లీ మళ్లీ ఏపీఎండీసీ ద్వారా అప్పులు చేయటానికి సిద్ధమయ్యారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రైవేటు వ్యక్తులు నేరుగా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు పార్టీలే నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. రూ.9000 కోట్ల అప్పుల కోసం ఏపీఎండీసీకి చెందిన రూ. 1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టటం దారుణం. అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావటం ద్వారా APMDCపై సంవత్సరానికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోంది. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి?. మా హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పుల్లో సగం చంద్రబాబు ఈ ఒక్క ఏడాదిలోనే చేశారు" అని చెప్పుకొచ్చారు.



## బాణసంచా కాల్పుల్లో ప్రమాదానికి గురైతే వైసీపీ నేతలపై కేసా?

**టీపీఎన్, అన్నమయ్య జిల్లా :**

గత ప్రభుత్వంలో అనేక లోకేష్ తన భార్యకు వాలంటీర్, తమ్ముడకి అర్డీవో కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ జాబ్, తన తండ్రికి రేషన్ డీలర్ ఇలా అనేక రకాలుగా వ్యక్తిగతంగా లబ్ధిపోందాడని వైసీపీ నేతలు చెప్పారు. "2024 ఎన్నికల ప్రచారంలో అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి వేరే మండలంలో ఉండటంతో ఆయన తరపున మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి స్థానిక మండల నాయకులతో ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహకారంతో అనేక రకాలుగా లబ్ధిపోందిన లోకేష్ తమ నాయకులకు స్వాగతం పలికేందుకు తన ఇంటివద్దే టపాసులు పేల్చి స్వాగతం పలికాడు. టపాసుల కాల్చే సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో కంటికి గాయమైంది. దీంతో ఎంపీ మిథున్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి ఆర్థికంగా అదుకున్నారు. ఈ ప్రమాదం ఒకరికి హాని కలిగించే ఉద్దేశంతో జరగలేదు. ఓ వ్యక్తి వ్యక్తిగతంగా తన సంతోషాన్ని వ్యక్తపరిచే ప్రక్రియలో భాగంగా జరిగిందనేది జగమెరిగిన సత్యం. దాదాపు ఈ సంఘటన జరిగి 14 నెలలు అయిపోయింది. అయితే ఇప్పుడు లోకేష్ ఫిర్యాదు చేయడం, పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని వైసీపీ నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డితోపాటు మొత్తం 19 మందిపై కేసు నమోదు చేయడం చూస్తే.. ఏ రకంగా వైసీపీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారో అర్థమవుతోందని చెప్పారు.

## రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిపై కేసు!



- **2024 ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి, వ్యక్తి కంటికి గాయం**
- **లోకేశ్ అనే వ్యక్తి కంటిచూపు కోల్పోయిన వైనం**
- **శ్రీకాంత్ రెడ్డితో పాటు 19 మంది వైసీపీ నేతలపై ఎఫ్ఐఆర్**
- **ఎంపీపీ సుదర్శన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**
- **జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలతో చర్యలు**

**టీపీఎన్, అన్నమయ్య జిల్లా :**

రాయచోటి వైసీపీ మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నేతలపై కేసు నమోదైంది. 2024 ఎన్నికల ప్రచార సమయంలో బాణసంచా పేల్చడం వల్ల ఓ వ్యక్తి కంటిచూపు కోల్పోయిన ఘటనకు సంబంధించి ఈ కేసు నమోదు కాగా, ఓ నేతను పోలీసులు అదుపులోకి కూడా తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే... 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ కార్యకర్తలు లక్కిరెడ్డిపల్లి మండలం అగ్రహారంలో భారీగా బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో జరిగిన అపశ్రుతిలో లోకేశ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి, ఒక కన్నును కోల్పోయారు. ఈ ఘటనపై బాధితులు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి పోలీసులు రంగంలోకి దిగి, బాధ్యులపై చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం 19 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. నిందితుల జాబితాలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, గడికోట రమేశ్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. గురువాం ఉదయం ఎంపీపీ సుదర్శన్‌రెడ్డిని లక్కిరెడ్డిపల్లి ఇన్‌ఛార్జ్ సీఐ వరప్రసాద్ నేతృత్వంలోని పోలీసు బృందం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో మిగిలిన నిందితులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో జరిగిన ఈ సంఘటన, ఇప్పుడు వైసీపీ నేతలకు న్యాయపరమైన చిక్కులు తెచ్చిపెట్టింది.



## ప్రజల్ని కలవకుండా అడ్డుకునేందుకే ఈ కేసు : జగన్

**టీపీఎన్, అమరావతి :**

వైఎస్సార్‌సీపీ కార్యకర్త సింగయ్య మృతి కేసులో కుట్రపూరితంగా తన పేరును చేర్చారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. నల్లపాడు పోలీసులు నమోదుచేసిన కేసును కొట్టేయాలంటూ క్వాష్ పిటిషన్ వేయగా.. ఇవాళ అది విచారణకు రానుంది.

జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి వైఎస్ జగన్ వెళ్లారు. ఆ పర్యటనలో ఆయన ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని చీలి సింగయ్య అనే దళితుడు మృతిచెందాడని నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే.. రాజకీయ ప్రతీకారంతోనే తనపై ఈ కేసు పెట్టారని జగన్ ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు.

**పిటిషన్‌లో ఏముందంటే..**

"మృతుడి భార్య లూర్థు మేరీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 106(1) (నిర్లక్ష్యం కారణంగా చావుకు కారకులు) ప్రకారం మొదట కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఎందుకనో.. బీఎన్ఎస్ సెక్షన్ 105 (హత్య కిందకు రాని కల్పబుల్ హోమిసైడ్), 49 (నేరానికి ప్రేరేపించడం) సెక్షన్లుగా మార్చారు. మృతుడు సింగయ్య గాయాలను చూస్తే అతడు ఆ వాహనం కిందపడి నలిగినట్లు లేదని.. పోలీసుల వాదన నమ్మదగినదిగా లేదు. ప్రమాదానికి టాటా సఫారీ వాహనం కారణమని మొదట్లో పోలీసులు తెలిపారు. ఆ వాహన యజమానిని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వాంగ్మూలాలను నమోదు చేసి, పూచీకత్తు తీసుకున్నాక బెయిల్‌పై విడుదల చేశారు. కాన్వాయ్‌లోని గుర్తుతెలియని వాహనం సింగయ్యను ఢీకొన్నట్లు గుంటూరు ఎస్పీ స్వయంగా ప్రకటించారు. నా పర్యటన (రెంటపాళ్ల) వివరాలను పోలీసులకు ముందుగానే అందజేసినా.. తగిన భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. ప్రజలను కలవకుండా అడ్డుకోవాలనే రాష్ట్రప్రభుత్వం ఈ కేసు పెట్టింది. పై అంశాలను పరిగణనలోకి తీసుకొని నాపై నమోదుచేసిన కేసును కొట్టేయాలి." అని జగన్ న్యాయస్థానాన్ని కోరారు. మరోవైపు ఇదే వ్యవహారంపై తమపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ జగన్ వ్యక్తిగత కార్యదర్శి కె.నాగేశ్వర రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి బుధవారం హైకోర్టులో పిటిషన్లు వేశారు. మరోవైపు.. మాజీ మంత్రులు పేర్ని నాని , విడదల రజిని హైకోర్టులో దాఖలు చేసిన వ్యాజ్యాలు అన్నీ ఇవాళే విచారణకు రానున్నాయి.





# సింగయ్య మృతి కేసులో వైసీపీ భారీ స్కెచ్

- **కేసు నుంచి జగన్‌ను తప్పించేందుకు వైసీపీ నేతల వ్యూహం**
- **విజయవాడ పోలీసులతో కుమ్మక్కైన వైసీపీ నేతలు**
- **నిఘా వర్గాల విచారణలో విస్తుపోయే వాస్తవాలు**

టీపీఎన్, గుంటూరు: సింగయ్య మృతి కేసు విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నారు పోలీసులు. సింగయ్య మృతి కేసును పక్కదారి పట్టించేందుకు.. మాజీ సీఎం, వైఎస్ జగన్ ప్రమేయం ఈకేసులో లేదని చెప్పేందుకు వైసీపీ పెద్ద కుట్రకు పాల్పడిందని పోలీసు ఉన్నతాధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సింగయ్య మృతి ఘటనను తప్పుదోవ పట్టించేందుకు గుంటూరు జిల్లాకు చెందిన ముఖ్య నాయకుడితో పాటు కృష్ణా జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, వైసీపీ నేత తలశిల రఘురాం రంగంలోకి దిగినట్లు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. జగన్ కాన్వాయ్‌లో ఉన్న కార్లలో ఒకటైన దేవినేని అవినాశ్ అనుచరుడి కారును ఉద్దేశపూర్వకంగానే తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. తలశిల రఘురాం తెలివిగా దేవినేని అనుచరుడి కారు నంబరును పోలీసులకు లీక్ చేశారు. సాధారణంగా రోడ్డు ప్రమాద కేసుల్లో కంటితో చూసినప్పటికీ అప్పటికప్పుడు వాహనం నంబరును పోలీసులు ప్రకటించరు. అటువంటిది ప్రత్యక్షంగా ఎవరు చూడకపోయినా.. అదేరోజు హడావుడిగా గుంటూరు జిల్లా ఎస్పీ ఏపీ 26సీఈ 0001 అనే నంబరు కలిగిన కారు ఢీకొనడం వల్లే ఈ ప్రమాదం జరిగి సింగయ్య మృతి చెందినట్లు ప్రకటించారు. ఈఘటనపై ఎంక్వైరీ చేసిన నిఘా వర్గాలు ఆరోజు జగన్ కాన్వాయ్‌లో పాల్గొన్న కార్ల నంబర్లతో స్పష్టంగా వీడియో తీసి ఉన్నతాధికారులకు ఇచ్చాయి. అందులో పోలీసులు ప్రకటించిన ఈకారు నంబర్ కూడా ఉంది. జగన్‌పైకి కేసు రాకుండా తప్పించాలనే ఉద్దేశంతో వైసీపీ నాయకులు రంగంలోకి దిగి కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. పైగా తాడేపల్లి సీఐ 24 గంటల్లోనే విజయవాడలో దేవినేని అనుచరుడి కారును, డ్రైవర్‌ను, యజమానినీ అదుపులోకి తీసుకోవడం మరిన్ని సందేహాలకు దారితీసింది. వారిని విచారిస్తున్న సమయంలోనే సింగయ్యను జగన్ కారు ఢీకొన్న వీడియోలు బయటపడ్డాయి. ఘటన జరిగిన తర్వాత గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన నేతలతో పోలీసు శాఖలో ఎవరు టచ్‌లోకి వెళ్లారనేది తెలుసుకునేందుకు వారి కాల్ డేటాను పరిశీలిస్తున్నారు. ఆరోజు పోలీసులు తీసిన డ్రోన్ విజువల్స్, అదేవిధంగా స్థానికులు సెల్‌ఫోన్లలో తీసిన వీడియో పుటేజీల్లో జగన్ కారు ఢీకొనే సింగయ్య మరణించిన విషయం స్పష్టంగా కనిపించింది. ఆయా వీడియోలు బయటకు రాకుండా ఉన్నట్లయితే.. దేవినేని అవినాశ్ అనుచరుడి కారు ఢీకొనే సింగయ్య చనిపోయినట్లు నిర్ధారించి కేసు క్లోజ్ చేసేవారు. వారిని విచారిస్తున్న క్రమంలోనే జగన్ కారు ఢీకొన్న వీడియో విజువల్స్ బయటకు రావడంతో స్కెచ్ అంతా అడ్డం తిరిగింది.

వివరాల్లోకి వెళితే.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ రెంటపాళ్ల ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించడానికంటూ ఈ 18న జగన్ పర్యటనకు వెళ్తున్న క్రమంలో ఏటుకూరు బైపాస్ వద్ద వెంగళాయపాలేనికి చెందిన ప్లంబర్ సింగయ్యను జగన్ ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. కారు కింద పడిన సింగయ్యను పట్టించుకోకుండా ముందుకెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. తర్వాత వైసీపీ కార్యకర్తలు పెద్దపెద్దగా కేకలు వేయడంతో డ్రైవరు కారును ఆపాడు. సింగయ్యను బయటకు తీశాక ముందుకెళ్లిపోయాడు. సింగయ్య కొద్దిసేపటికే కన్నుమూశారు. జగన్ కారు ఢీకొనడం వల్లే ఆయన మరణించారని మాజీ సీఎంతో పాటు కారులో ప్రయాణిస్తున్న వైసీపీ నాయకులు విడదల రజని, వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, జగన్ పీఏ కె.నాగేశ్వరరెడ్డి, డ్రైవర్ రమణారెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. జగన్ పర్యటించిన కారు సీజ్ చేశారు గుంటూరు జిల్లా పోలీసులు. జగన్ పై కేసులు నమోదయ్యాయి. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన బుధవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే కోర్టు వెంటనే విచారించేందుకు నిరాకరించి.. గురువారానికి వాయిదా వేసింది. గురువారం జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా.. మరోసారి శుక్రవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో జగన్ క్వాష్ పిటిషన్‌తో పాటు.. వైసీపీ మాజీ మంత్రులు వేసిన పిటిషన్ల విచారణ శుక్రవారానికి హైకోర్టు వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో జగన్‌పై చర్యలు తీసుకోవద్దని ఆయన తరుపున న్యాయవాదులు హైకోర్టును కోరారు. కానీ ఏపీ హైకోర్టు వారి వాదనలపై ఎలాంటి ఆదేశాలను ఇవ్వలేదు. జగన్ క్వాష్ పిటిషన్‌పై ఉత్కంఠ నెలకొంది.

## టీడీపీ ఎమ్మెల్యే భారీ స్కాం..
# బాగోతం బట్టబయలు



పీఎన్, తాడేపల్లి : బ్యాంక్ రుణాల కోసం ఈ-స్టాంప్ డ్యూటీ చెల్లింపుల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు భారీ స్కామ్ చేశారని, దీనిపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేసేలా సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయాలని అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. తన అనుచరుడిని దళారిగా చేసి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిన ఎమ్మెల్యే, ఫోర్జరీతో వందల కోట్ల బ్యాంక్ రుణాలు కాజేశారని ఆయన ఆరోపించారు. దాన్నుంచి తప్పించుకునేందుకు ఎమ్మెల్యే, తన దళారి మీ-సేవ నిర్వాహకుడైన బాబుపై మొత్తం నింద వేశారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ తలారి రంగయ్య తెలిపారు.

**మీ-సేవా నిర్వాహకుడికి అది సాధ్యమా?**

"కళ్యాణదుర్గం కేంద్రంగా నకిలీ ఈ-స్టాంప్ డ్యూటీ కుంభకోణం జరిగింది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఎ.సురేంద్రబాబు తన కన్‌స్ట్రక్షన్ కంపెనీకి బ్యాంక్ రుణాలు పొందేందుకు, తన అనుచరుడిని దళారిగా మార్చి ఈ స్కామ్ చేశారు. గతంలో దేశవ్యాప్తంగా కలకలం రేపిన నకిలీ స్టాంప్‌ల స్కామ్‌లో రాష్ట్రంలో టీడీపీకి చెందిన ఒక నాయకుడి ప్రమేయం బయటపడింది. మళ్లీ ఇప్పుడు అదే టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ స్కామ్ వెలుగు చూసింది. ఈ వ్యవహారం బహిర్గతం కావడంతో దాన్ని మీ-సేవా నిర్వాహకుడైన బాబుపై నెట్టేసి బయటపడేందుకు టీడీపీ ఎమ్మెల్యే నానా తంటాలు పడుతున్నారు. నిజానికి ఈ స్కామ్‌లో కీలక పాత్రధారి టీడీపీ ఎమ్మెల్యే సురేంద్రబాబు. ఎమ్మెల్యే అండదండలు లేకుంటే ఓ సాధారణ మీ-సేవా కేంద్ర నిర్వాహకుడు అంత రిస్క్ ఎందుకు తీసుకుంటాడు?

**ఎమ్మెల్యే పదవికి సురేంద్రబాబు రాజీనామా చేయాలి**

42 ఏళ్ల అనుభవం ఉందని ఆడిటర్, మాకు 27 సంవత్సరాల అనుభవం ఉందని ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ చెబుతోంది. రెండు మూడు సంవత్సరాల క్రితం కొన్న స్టాంపులకు సంబంధించి మనం కడుతున్న డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయో లేదో తెలుసుకోలేనప్పుడు ఆ అనుభవం ఉండి ఏం ప్రయోజనం? ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మీద ఆధారపడి 20 వేల కుటుంబాలున్నాయని, అందువల్ల బురద జల్లొద్దని నీతులు చెబుతున్నారు. మీ మీద బురద జల్లాల్సిన అవసరం మాకు లేదు. స్కామ్ జరిగిందని మీరే చెబుతున్నప్పుడు మీ మీద బురద జల్లాల్సిన అవసరం మాకు ఎందుకుంటుంది..? ఒకవేళ ఎమ్మెల్యే సురేంద్రబాబు హంసలాగా స్వచ్ఛమైన వారైతే, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోలీసుల దర్యాప్తునకు సహకరించాలి.

**సిట్ కాదు.. సీబీఐ దర్యాప్తు చేయాలి**

కళ్యాణదుర్గంలో స్టాంప్ డ్యూటీ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేయడం సరికాదు. ఎందుకంటే ఈ కేసులో ప్రధాన నిందితుడు అధికార పార్టీ ఎమ్మెల్యే. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేసే సిట్ వల్ల ఒరిగేదేమీ ఉండదు. అందుకే ఈ స్కామ్‌పై సీబీఐతో దర్యాప్తు చేయించాలి. అందుకోసం సీఎం చంద్రబాబు స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలి. అలా ప్రభుత్వం తన నిజాయితీ నిరూపించుకోవాలి.

**హైకోర్టు తలుపు తడుతా..!**

పోలీసులు అదుపులోకి తీసుకున్న మీ-సేవ నిర్వాహకుడు బాబు ఎక్కడున్నాడో చెప్పకుండా.. ఆయన ఇంట్లో 2 కేజీల బంగారం, రూ.2 కోట్ల నగదు దొరికిందని.. ఆయన, ఆయన భార్య బ్యాంక్ ఖాతాల్లో భారీ లావాదేవీలున్నాయని లీక్‌లు ఇస్తున్నారు. కానీ, ఆయన ఎక్కడున్నాడో మాత్రం చెప్పడం లేదు. అందుకే బాబుతో సహా, మిగిలిన వారందరినీ వెంటనే మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. లేకపోతే హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాల్సి వస్తుం



# నిపుణుల కమిటీ బృందం పర్యటన..!

- **ధర్మవరంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు అడుగులు**

**టీపీఎన్, ధర్మవరం, జూన్ 26:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం డివిజన్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఏది ఆచరణలోకి వస్తే వ్యవసాయరంగాన్ని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు, రైతులకు ఆధునిక శిక్షణా వనరులను అందించేందుకు దోహదపడుతుంద్. సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం అప్పెరచేరువు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే) స్థాపనకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో, మంత్రి సూచనల మేరకు ప్రభుత్వం డా. వై.ఎస్.ఆర్ తోటగతి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి డా. సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) అధ్యక్షత వహించగా, సభ్యులుగా డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్, డా. ఎం. బాలకృష్ణ ఉండగా, వీరు గ్రామాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో గురువారం ఈ నిపుణుల బృందం అప్పెరచేరువు సమీపంలోని సర్వే నంబర్లు 96, 97, 63 లో కలిపి కేటాయించిన సుమారు 68 ఎకరాల భూమిని పరిశీలిలించింది. భూమి సారవంతత, నీటి వనరులు, రహదారి సౌలభ్యం, భౌగోళిక అనుకూలత వంటి అంశాలపై బృందం శ్రమతో కూడిన అధ్యయనం చేసింది. భూమి నమూనాలు సేకరించి, శాస్త్రీయ పరీక్షల కోసం పంపించారు. ఈ పరిశీలన ఫలితాల ఆధారంగా కమిటీ జూలై 1, 2025 లోగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని, కేంద్ర స్థాపనకు తన సంపూర్ణ మద్దతును వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ రైతుల శాశ్వతమైన ప్రగతికి, శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కృషి విజ్ఞాన కేంద్రం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కేంద్రం రావడానికి కృషి చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఇలాంటి కీలక నిర్ణయాల ద్వారా గ్రామీణాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో స్వర్ణలత, మండల సర్వే అధికారులు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ రాయలసీమ జోన్ ఛైర్మన్ డా.సి. మధుమతి, డా. కె. సుబ్రహ్మణ్యమ్మ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎం.శివ ప్రసాద్, ప్రొఫెసర్ (హార్ట్) COH, సీనియర్ సైంటిస్ట్ & కెవికె అధిపతి డా. ఎం. బాలకృష్ణ, ఆర్టికల్చర్ ఏవో మురేశ్వరి, పర్ణంది, అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు వీరనారప్ప, ప్రతాప్ రెడ్డి, సురేంద్ర నాయుడు, కావేటి మల్లికార్జున, చింతలపల్లి రమేష్, టీడీపీ నాయకులు గంటాపురం జగ్గు, సాంబ, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








# గంజాయి అడ్డా నుంచి పరిశ్రమల గడ్డ వైపు

- **మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

టీపీఎన్, శ్రీకాకుళం : సమాజ పరిరక్షణ కోసమే మాదక ద్రవ్యాలపై ఈ ఉద్యమమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 'నషా ముక్త భారత్' కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం శ్రీకాకుళంలో నిర్వహించిన అవగాహన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిల్ జంక్షన్ నుంచి ఆనందమయి ఫంక్షన్ హాల్ వరకు జరిగిన ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం గంజాయి కేంద్రంగా, అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను డ్రగ్స్ బారి నుండి రక్షించేందుకు "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ యువనేత ప్రచారం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, "ఈగిల్" అనే ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చిందని తెలిపారు. గంజాయి సాగు చేసే రైతులకు కౌన్సెలింగ్ ఇస్తూ, వారికి ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ఆడపిల్లలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, టీచర్లు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు గంజాయి గుట్టలున్న చోట నేడు పరిశ్రమలు వస్తున్నాయి. శ్రీకాకుళాన్ని గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని మంత్రి అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

**ప్రతి కళాశాలలో ఫోకస్ గ్రూపులు : కలెక్టర్**

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వాడకం వల్ల తల్లిదండ్రులు గౌరవం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కళాశాలలో ఫోకస్ గ్రూపులు ఏర్పాటు చేశామని, ఎవరిపైనా అనుమానం వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

**టోల్‌ఫ్రీ 1972కు సమాచారం ఇవ్వండి : ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి**

జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ, రవాణా జరుగుతోందని తెలిపారు. డ్రోన్ల సాయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. గత ఏడాదిలో 270 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. రిమ్స్, వైజాగ్‌లో డీఅడిక్షన్ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రుల నుంచి గ్రీవెన్స్‌లో కూడా సమాచారం వస్తోందని పేర్కొన్నారు. "సరదాగా మొదలయ్యే మత్తు జీవితాన్ని నాశనం చేస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

**ఇది మీ బాధ్యత : ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు కెరీర్‌ను, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తాయని యువతకు సూచించారు. డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎవరిలోనైనా అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఇది మీ బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. మత్తు దుష్పరిణామాలపై సందేశాత్మక షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. మానసిక నిపుణురాలు అఖిల మాట్లాడుతూ, ఒకసారి ప్రయత్నిస్తేనే బానిసలవుతారు. స్నేహితుల ఒత్తిడి వల్ల, సరదాగా తీసుకునే ప్రయత్నాల వల్లే బానిసత్వం మొదలవుతోంది. డీఅడిక్షన్ కేంద్రాల్లో సాయం కోరండి అని సూచించారు.

**ఘనంగా ర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమం**

శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద ప్రతిజ్ఞ చేయించగా, పోలీస్ శాఖ ఈ ర్యాలీకి ఆధ్వర్యం వహించింది. డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, సీరా రమణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం..!

- ***డ్రగ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి.**
- ***శాంతి, ఆర్థిక భద్రతకు డ్రగ్స్ అవరోధం.**
- ***రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

**టీపీఎన్, రామచంద్రపురం :**

మాదకద్రవ్యాలు లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రామచంద్రపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత విద్యార్థులు, యువతతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలు పట్ల విద్యార్థులు, యువత, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షణ చేస్తుందని.. డ్రోన్లు, జీపీఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారిత సీసీ టీవీలు, సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. యువతలో డ్రగ్స్, లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని.. యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు కష్టాలు పాలవుతున్నారు. దేశం నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో గంజాయి సాగు విచ్చలవిడిగా సాగిందని ధ్వజమెత్తారు. గంజాయికు బానిసగా మారి పోలీసులపై తిరగబడే వారికి పరామర్శలు, పలకరింపులు పేరిట ప్రోత్సాహం కలిగించే చర్యలను వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని ఆక్షేపించారు. అనంతరం ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్‌కి చేరుకొని అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్ఐలు నాగేశ్వరరావు, లక్ష్మణ్, భుజంగరావు, ఎక్సైజ్ సీఐ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ..!

**టీపీఎన్, విజయవాడ :**

అమ్మవారికి తొలి సారెను సమర్పించిన ఈవో శీనానాయక్ దంపతులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం నుంచి వారాహి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. ఈ ఉత్సవాలు నెల రోజుల పాటు జరగనున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం నుంచి నెల రోజులపాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు.

**అమ్మవారికి సారె సమర్పించడం సంతోషంగా ఉంది..**

ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పించామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ నుంచి అమ్మవారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయన్నారు. జులై 8 , 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు.

నెల రోజులపాటు ఉత్సవాలు..

కాగా, ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శన అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలిచ్చారు. వారాహి ఉత్సవాలు గురువారం (26వ తేదీ) నుంచి జులై 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు.





# మత్తుకు బానిసలు కావద్దు...మత్తు వదలండి..!

టీపీఎన్, రాజంపేట : మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు... మత్తు వదలండి.. మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి.. అంటూ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు వెల్లటూరు శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు యల్లటూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిసలు కాకూడదని ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు ఆయన వివరించారు. మత్తుతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉన్నత చదువులు చదివి అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు గొప్ప పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు.



# దేవాదాయ భూముల్ని పరిరక్షించడానికి చర్యలు!

**టీపీఎన్, విజయనగరం :**

దేవస్థానం భూముల్ని అన్ని విధాలా పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ కోరారు, గురువారం జిల్లా స్థాయి దేవాదాయ భూముల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు, 11 వేల ఎకరాల భూమి దేవాదాయ శాఖ పరిధి లో ఉందన్నారు. ఇందులో కొంత భూమి ఆక్రమనలో ఉందన్నారు. ఈ భూమి వెంటనే సర్వే చేయించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే మన్సాస్ ట్రస్ట్కు చెందిన భూమిలో కూడా ఆక్రమణలు ఉన్నాయని, ఇందులో వ్యవసాయ, నివాస, వాణిజ్య పరంగా అక్రమించాబడి ఉన్నాయనన్నారు. వివిధ సంస్థల ద్వారా ఆక్రమిత భూములకు సంబంధించి రూ.50 లక్షల వరకు యూజర్ చార్జీ ల క్రింద ఆక్రమణ దారులు చెల్లించారని తెలిపారు. అయితే ఎటువంటి యుజర్ చార్జీలు చెల్లించకుండా కమర్షియల్ గా వినియోగిస్తున్న వారి భూములలో సముదాయాలను తొలగించాలని, అందుకు రెవిన్యూ వారు పోలీస్ వారి సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. భూముల విషయం లో కోర్ట్ ఆర్డర్స్ ను కూడా వెంటనే అమలు చేయాలనీ తెలిపారు. మ్యుటేషన్స్ చేయవలసిన వాటి వివరాలను మండల వారీగా ఆర్.డి.ఓ లకు అందజేయాలని, ఆర్.డి.ఓ లు వెంటనే మ్యుటేషన్ జరిగేలా చూడాలని తెలిపారు.



# కానిస్టేబుల్ చలపతికి ఎస్పీ ప్రశంసలు

**టీపీఎన్, అనంతపురం :**

ఈనెల 17, 18 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు నిర్వహించగా అందులో 35 సంవత్సరాలు పైబడిన విభాగంలో అనంతపురం డిటిసి కానిస్టేబుల్ చలపతి (యోగా శిక్షకుడు)రెండవ స్థానాన్ని సాధించారు. 21న విశాఖలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్న విశాఖ యోగాంధ్ర కార్యక్రమంలో కానిస్టేబుల్ చలపతి పాల్గొని యోగాసనాలు సాధన చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన ప్రశంసా పత్రం, మెమొంటోలను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్లో కానిస్టేబుల్ చలపతికు ఎస్పీ పి.జగదీష్ అందజేశారు.



# మొహర్రం వేడుకలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ విజయ్ కుమార్

**టీపీఎన్, శింగనమల :**

మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ కోరారు. అనతపురం జిల్లా శింగనమల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడారు. శింగనమల మండల వ్యాప్తంగా గ్రామాల్లో మొహర్రం పండుగను నిర్వహించాలనుకునేవారు ముందుగా పోలీసుల నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించినా, సమస్యలు సృషించినా, నిభందనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# జీడీ ప్రాసెసింగ్ యూనిట్లో పీవో ఆకస్మిక తనిఖీ

**టీపీఎన్, పార్వతీపురం :**

పట్టణంలోని జీడీపప్పు ప్రాసెసింగ్ యూనిట్, మండల స్థాయి నిత్యావసర సరుకుల గోదామును ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములో జీడిపప్పు ప్రాసెసింగ్ కొరకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. జీడిపిక్కలను స్టాక్ మేరకు రిజిష్టర్లలో నమోదు చేసే ప్రక్రియను తనిఖీ చేశారు. జీడి ప్రాసెసింగ్ పక్కాగా జరగాలని, వీడివీకెలు నిర్వహించుకునేలా శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత పట్టణంలోని నిత్యావసర సరుకుల మండల స్థాయి గోదామును సందర్శించి, అక్కడి రిజిష్టర్లను, స్టాక్ ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. ఈ పర్యటనలో ఐటీడిఏ ఏపీడి ఎ.మురళీధర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తలుపులమ్మ లోవ ఆలయానికి వెళ్లేందుకు ఇక్కట్లు!

**టీపీఎన్ ప్రతినిధి :**

అధికారులు నిర్లక్ష్యం ప్రయాణికులు భక్తులు పాలిట శాపంగా మారింది ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవ దేవస్థానం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా అనేక ప్రాంతాల నుంచి అమ్మవారి ఆలయం దర్శించుకుని పూజలు చేసేందుకు నిరంతరం భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంటుంది సోమ శనివారాల్లో తప్ప మిగిలిన అన్ని రోజుల్లోనూ రద్దీ అధికంగా ఉంటుంది. ఆదివారాలలో అయితే మరింతగా పెరిగిపోతుంది ఇక ఆషాడ మాసంలో అయితే అంచనాలకు మించి అంతకంతకు పెరిగిపోతూ ఉంటుంది కానీ ఆలయానికి చేరుకునే రోడ్ల పరిస్థితి మాత్రం నానాటికి దిగజారుతూ వస్తుంది. సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్ల పరిస్థితి, అధ్వాన్నంగా మారింది. గురువారం నుంచి ఆషాడ మాసం ప్రారంభం కావడంతో ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది అసలే అధ్వానంగా ఉన్న రోడ్డు దానికి తోడు వర్షాలు కూడా కురుస్తూ ఉండడంతో వాహన చోదకుల ఇక్కట్లు వర్ణనాతీతంగా మారాయి ప్రభుత్వాలు మారుతున్నా అధికారులు మారుతున్న రోడ్ల దుస్థితి మారకపోవడం పట్ల భక్తుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతుంది. ఆలయానికి ప్రధానంగా భక్తుల ద్వారానే అధిక ఆదాయం సమకూరుతుంది అటువంటిది ఆలయానికి వచ్చే భక్తుల ప్రయాణ సౌకర్యాల మెరుగుపట్ల వ్యవస్థల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది ఇప్పటికైనా నాయకులు అధికారులు స్పందించి భక్తుల ఇక్కట్లను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తారో, లేదో వేచి చూడాలి.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి!

**టీపీఎన్, రాజమహేంద్రవరం :**

సమాజానికి, కుటుంబానికి చేటు చేసే మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని రాజమహేంద్రవరం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో "ఆరోగ్య పరిరక్షణమాదక ద్రవ్యాల రహిత భారత దేశం నావిగేషన్ ఫర్ డ్రగ్ ఫ్రీ ఇండియా కార్యక్రమం 2025"పై జరిగిన అవగాహనా సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. నల్సా స్కీమ్లో భాగంగా పిల్లలు, విద్యార్థులు, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు వంటి వారి సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాజంలోన జరుగుతున్న చట్ట విరుద్ధ కార్యక్రమాలపై అవగాహన కలగజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు రాజ్యాంగం పట్ల దానిలోని చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. భారతీయ పౌరులుగా రాజ్యాంగంలోని అంశాలకు కట్టుబడి ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారి జీవితం నిర్వీర్యమైపోతుందని హెచ్చరించారు. గంజాయి, హెరాయిన్, బ్రౌన్ షుగర్ వంటి మత్తుపదార్థాలుకు యువత ఆకర్షితులు కాకుండా నిగ్రహంగా ఉండాలని ఆమె కోరారు. రాజమండ్రి పరిధిలోని 6 గవర్నమెంట్ పాఠశాలల్లో 9, 10 వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ అవేర్నెస్పై స్కిట్, డిబేట్ కాంపిటీషన్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా మెమొంటో, సర్టిఫికెట్, మెడల్స్ అందజేశారు.






# ఎమర్జెన్సీకి దారితీసిన పరిస్థితులు..!

జూన్ 25, 1975న భారతదేశంలో ఎమర్జెన్సీ విధించబడింది. ఈ సంవత్సరానికి యాభై ఏళ్ళు పూర్తయ్యాయి! నిజానికి 1962 నుండి 1968 వరకూ మన దేశంలో ఎమర్జెన్సీ విధించబడిన విషయం మనకెవ్వరికీ తెలీదు. చైనా యుద్ధం వల్ల ఆనాటి ప్రెసిడెంట్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశంలో అత్యున్నత పరిస్థితిని విధించారు. అలాగే 1971 నుండి 77 వరకు బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో వి.వి.గిరి గారు అత్యున్నత స్థితి విధించారు. అంటే ఇందిరాగాంధీ మొట్టమొదటి సారి ప్రమాణస్వీకారం చేసిన 1966లోనూ, రెండవసారి ప్రధానమైన 1971లోనూ మనదేశం అత్యవసర పరిస్థితుల్లోనే వుంది! అయితే ప్రజలమీద ఆ పరిస్థితి ప్రభావం లేదు!!

1975లో మొదటిసారి అంతర్గత ఎమర్జెన్సీ విధించబడింది. అత్యంత వివాదాస్పద నిర్ణయం తీసుకున్న ఇందిరా గాంధీ మీద ఆ 'మచ్చ' ఇప్పటికీ తొలగిపోలేదు. అయితే 1975 నాటి పరిస్థితులు, రాజకీయాలు ఒకసారి జ్ఞాపకం చేసుకుందామని, ఇప్పటి తరానికి తెలియజేద్దామని ఈ చిన్న ప్రయత్నం. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించడానికి ముందు భారత దేశంలో రెండుసార్లు ఆరేసి ఏళ్ళ చొప్పున అత్యయిక పరిస్థితి కొనసాగింది. అయితే ఇందిర పెట్టిన అత్యవసర పరిస్థితి మాత్రం తీవ్ర ప్రజా వ్యతిరేకతకు దారి తీసింది. అర్ధ శతాబ్ది గడిచినా ఇంకా ఆ నీలినీడలు ఇందిరమ్మ వ్యక్తిత్వాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యాన్ని తెలియజేసేదే ఈ వ్యాసం..

జవహర్ లాల్ నెహ్రూ కూతురు కాకుండా ప్రధానమంత్రి అంతరంగిక వ్యవహారాలన్నీ చక్కబెట్టే సలహాదారు కూడా ఇందిరా కాంగ్రెస్ వారందరికీ చిరపరిచితురాలు. 1959లోనే కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమింపబడి కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేయటం, చైనాకు వ్యతిరేకమైనా లెక్క చేయకుండా టిబెట్ బౌద్ధ మతగురువు దలైలామాకు భారతదేశంలో ఆశ్రయం కల్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధానపాత్ర వహించారు. 1964లో తండ్రి నెహ్రూ ఆకస్మిక మరణానంతరం లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పుడు, ఆయన అభ్యర్థన మేరకు ప్రభుత్వంలో మంత్రిగా చేరారు. మంత్రిగా ఉండాలంటే ఎం.పి.గా ఉండక తప్పదు కాబట్టి రాజ్యసభ సభ్యురాలయ్యారు. (నెహ్రూ కూతురైనా, అప్పటి వరకు ఆమె ఏ చట్టసభలోనూ సభ్యురాలు కాదు.)

1966లో శాస్త్రి గారి హఠాన్మరణంతో మళ్ళీ రాజకీయ నాయకత్వ శూన్యత ఏర్పడింది. మొరార్జీ దేశాయ్ ప్రధాని పదవికి అన్ని అర్హతలూ ఉన్న నాయకుడు! ఆయనతో వై.బి. చవాన్ పోటీపడొచ్చునని లేదా వారిద్దరికీ రాజీ చేయగలనని పరిశీలకుల అంచనా!!

శాస్త్రిగారి మరణ వార్త వినగానే హుటాహుటిన ఢిల్లీ చేరుకున్న మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ ఆలోచన వేరేవిధంగా ఉంది. నెహ్రూ గారి కూతురుగానే కాకుండా ఆయన ముఖ్య సహాయకురాలిగా ఇందిర ప్రపంచమంతా తిరిగిన మనిషి. ప్రధానిగా ఇందిరైతే వచ్చే ఏడు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవటం సులువవుతుందని కామరాజ్ అంచనా. అయితే ఆమె నెహ్రూ లాగే సోషలిజం వైపు మొగ్గు చూపుతుందని అందరికీ తెలుసు! అతుల్యఘోష్, ఎస్.కె. పాటిల్, మొరార్జీదేశాయ్ వంటి నాయకులకు ఇందిర, నెహ్రూల సోషలిస్టు భావాల మీద సదభిప్రాయం లేదు. ప్రధాని పదవికి పోటీ తప్పనిసరయ్యింది. దాంతో పార్లమెంట్ భవనంలో జరిగిన ఎన్నికలో ఇందిరకు 355, మొరార్జీకి 169 ఓట్లు వచ్చాయి. (ఉభయ సభలకు చెందిన కాంగ్రెస్ ఎంపీలందరూ ఈ ఓటింగ్ లో ఉన్నారు.) 24.1.1966న ఇందిరాగాంధీ భారత ప్రధాని అయ్యారు. సోషలిస్టు భావాలున్న ఇందిరకు కేపిటలిస్టు భావజాలాన్ని బలపరిచే మొరార్జీ వంటి నాయకుల నుంచి అడుగడుగునా అవరోధాలు ఎదురవుతూనే వచ్చాయి. 1967 సార్వత్రిక ఎన్నికల్లో (అసెంబ్లీలకూ, పార్లమెంట్ కు కలిసి జరిగిన ఆఖరి ఎన్నికలు) కాంగ్రెస్ పార్టీ గెలిచి ఇందిర ప్రధానిగా ఎన్నికైనా... ఫలితాలు కాంగ్రెస్ బలహీనపడుతోందనే సంకేతాలు స్పష్టంగా పంపాయి. రాజగోపాలాచారి, ఎన్జీ రంగాల స్వతంత్ర పార్టీ 44 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచారు. గుజరాత్, మద్రాస్, ఒరిస్సా, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు గెలుచుకోలేకపోయింది. 1962లో నెహ్రూ నాయకత్వంలో 361 సీట్లు గెలిచిన కాంగ్రెస్ 1967లో ఇందిర నాయకత్వంలో 243 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అంటే 78 స్థానాలు కోల్పోయింది. నెహ్రూ ఇందిరల సొంత రాష్ట్రం, దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కూడా కాంగ్రెస్ 249 నుంచి 199 స్థానాలకు పడిపోయి అధికారం కోల్పోయింది. భారతీయ జనసంఘ్ (ఇప్పటి బి.జె.పి.), కమ్యూనిస్టులు, ఇంకా ఇతర కాంగ్రెస్ వ్యతిరేక పార్టీల మద్దతుతో చౌదరి చరణ్ సింగ్ ముఖ్యమంత్రి అయ్యారు. నెహ్రూ కూతుర్ని ప్రధాని ముందు పెట్టుకుని ఎన్నికలకి వెళ్తే కాంగ్రెస్ లాభపడుతుందన్న కామరాజ్ ప్రయోగం ఫలించలేదు! ఏదైనా సంపూర్ణ చికిత్స చేస్తే గానీ కాంగ్రెస్ నిలబడే అవకాశాలు కన్పించటం లేదు. ఆ సమయంలో ప్రధాని ఇందిర తన ఎజెండాగా సంకల్పించి, అమలు చేయలేకపోయిన 'ఆవడి' కాంగ్రెస్ తీర్మానాలను దులిపి బైటకు తీసింది. ఉప ప్రధాని మొరార్జీ చేతుల్లో ఉన్న ఆర్థిక శాఖను తానే తీసేసుకుంది (ఫలితంగా మొరార్జీ ఉపప్రధాని పదవికి రాజీనామా చేశారు).

**వెంటనే బ్యాంకుల జాతీయకరణను ప్రకటించింది ఇందిరాగాంధీ.**

15.7.1969 నాటికి రూ.50 కోట్లు మించి డిపాజిట్లున్న 14 బ్యాంకులను ప్రభుత్వపరం చేస్తూ ఆర్డినెన్స్ జారీ అయింది. 'దారిద్ర్యం తొలగిద్దాం' 'గరీబీ హఠావో' అనే నినాదంతో ఇందిరాగాంధీ సొంత ఎజెండాను అమలుచేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. భారత రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నీలం సంజీవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్ను స్వయంగా ప్రధాని ఇందిర బలపరుస్తూ సంతకాలు కూడా చేశారు. అప్పటి ఉపరాష్ట్రపతి వి.వి.గిరి పోటీగా నామినేషన్ దాఖలు చేశారు. "రాజేంద్ర ప్రసాద్ సమయంలో ఉపరాష్ట్రపతిగా ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయ్యారు.. సర్వేపల్లి సమయంలో ఉపరాష్ట్రపతిగా ఉన్న జాకీర్ హుస్సేన్ రాష్ట్రపతి అయ్యారు. అయ్యారు.. నా దగ్గరకొచ్చేసరికి ఎందుకు నన్ను తప్పిస్తున్నారు" అనేది ఆయన వాదన!

కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలన్నీ సి.డి. దేశముఖ్ గార్ని నిలబెట్టాయి. ఈయన రిజర్వ్ బ్యాంకు గవర్నర్ గాను, నెహ్రూ క్యాబినెట్ లో మంత్రిగాను పని చేసిన వ్యక్తి (మన దుర్గాబాయమ్మ గారి భర్త).

మొరార్జీ, ఎస్.కె. పాటిల్, అతుల్యఘోష్ వంటి 'సిండికేట్' అని పిలవబడే సోషలిస్టు వ్యతిరేక నాయకులందరూ బలపరిచిన సంజీవరెడ్డి గెలిస్తే.. ఇందిర కథ ముగిసినట్లే! కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రతిపాదించిన 'సంజీవరెడ్డిని ఓడించండి' అని పిలుపునిస్తే.. ప్రధాని పదవి నుంచి తప్పుకోవాలి: అలాగా కథ ముగిసినట్టే!! ఇందిరాగాంధీ సొంత మనుషులందరూ వి.వి.గిరికి ప్రచారం మొదలుపెట్టేశారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డి.పి. మిశ్రా. యంగ్ టర్క్స్ పిలవబడే చంద్రశేఖర్, మోహన్ ధారియా,... ఇందిరకు అండగా వి. వి. గిరినే బలపరుస్తున్నారు. కాంగ్రెస్ నిట్టనిలువునా చీలిపోయింది. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప చేసిన ఒక ప్రకటన ఇందిరకు వరమయ్యింది. సంజీవరెడ్డి ఓడిపోతారేమోనన్న

**భయంతో నిజలింగప్ప భారతీయ జనసంఘ్, స్వతంత్ర పార్టీల మద్దతు కోరడమే ఆ పెద్ద తప్పు!**

కాంగ్రెస్ విధానాలను ముందు నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న 'జనసంఘ్' (ఇప్పటి భారతీయ జనతా పార్టీ) వంటి పార్టీల మద్దతు కోరటం ద్వారా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు నిజలింగప్ప పాత్ర ద్రోహం అని.. 'కాంగ్రెస్ వారంతా అంతరాత్మ ప్రబోధం ప్రకారం ఓటు వేయాలని...' ఇందిర బహిరంగంగా ప్రకటించింది. 20.08.1969న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో వి.వి.గిరి అంత సులువుగా గెలవలేదు.. మొదటి లెక్కింపులో వి.వి.గిరికి నెగ్గటానికి కావల్సినన్ని ఓట్లు రాలేదు. రెండవ లెక్కింపులో వి.వి.గిరి గెలిచారు. అత్యంత ఉద్రిక్తతల నడుమ జరిగిన లెక్కింపు సమయంలో ఇందిరతో నున్న డి.పి. మిశ్రా తన ఆత్మకథలో ఇలా వ్రాసుకున్నారు. (డి.పి. మిశ్రా కుమారుడే వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు ప్రిన్సిపాల్ సెక్రటరీగా పని చేసిన బ్రజేష్ మిశ్రా). "వి.వి.గిరి ఓడిపోతున్నారు... ఇప్పుడు నేనేం చెయ్యాలి" అని ఇందిర అడిగితే 'వెంటనే రాజీనామా చెయ్యాలి' అన్నారట మిశ్రా! రాజీనామా రాష్ట్రపతి కివ్వాలంటే రాష్ట్రపతి లేరు.. హుస్సేన్ మరణం వల్లనే ఈ ఎన్నిక.. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ జాకీ ఇవ్వాలన్న మాట...

అయితే మొదటి లెక్కింపులో నెగ్గకపోయినా ఆ తర్వాత లెక్కింపుల్లో పడ్డ రెండో ప్రాధాన్యతా ఓటుతో వి.వి.గిరి గెలిచారు. అయినా అక్కడితో ఇందిర అధికార కష్టాలు ఆగిపోలేదు. కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఇందిరను సస్పెండ్ చేశారు. పార్లమెంట్ లో కాంగ్రెస్ సభ్యులు 429 మంది (లోకసభ రాజ్యసభ కలిపి) 310 మంది ఇందిర వైపు నిలిచారు. అయినా లోక్ సభలో ఇందిర మెజార్టీ కోల్పోయింది. ఇందిరను ప్రధాని పదవి నుంచి వెంటనే దింపేయాలన్న విరోధుల ప్రయత్నాలు సి.పి.ఐ., డి.ఎమ్.కె. పార్టీలు, మరికొందరు ఇండిపెండెంట్లు తీసుకున్న ఇందిరానుకూల నిర్ణయం వల్ల అమలు కాలేదు. ఇందిరాగాంధీ తెచ్చిన "బ్యాంకుల జాతీయకరణ" ఆర్డినెన్స్ను సుప్రీం కోర్టు కొట్టి వేసింది. రాజభరణాలు (ప్రీవీ పర్సులు) రద్దు చేస్తూ ఇందిర తీసుకున్న నిర్ణయం లోక్సభఆమోదించినా... రాజ్యసభలో పాస్ కాలేదు. మరోపక్క దేశాన్ని మిలటరీ స్వాధీనం చేసుకుంటుందన్న పుకార్లు బలంగా వ్యాపించాయి. 1970 డిసెంబర్ లో ఇందిరా గాంధీ లోక్సభను రద్దుచేసి మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. 'గరీబీ హఠావో' అంటూ ఇందిర... 'ఇందిర హఠావో' అంటూ వ్యతిరేకూలూ నినదించిన ఆ ఎన్నికల్లో 'ఆవుదూడ' గుర్తు మీద దేశవ్యాప్తంగా కాంగ్రెస్ (ఆర్) ఘనవిజయం ఉంది. ('ఆర్' అంటే రిక్విజిషన్) సొంత ఎజెండా, సొంత బలంతో ఇందిర ప్రధానిగా ఎన్నికైంది. స్వయంగా మూడొందల పబ్లిక్ మీటింగ్ మాట్లాడింది. 36,000 మైళ్ళు తిరిగింది. ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలూ అంతటా తానై నిలిచాయి. ఇందిరకు భారత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అధికారం కట్టబెట్టారు. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, పేదలకు ఇళ్ల స్థలాలు, బ్యాంక్ లోన్లు, భూ పరిమితి చట్టం అమలు, లక్షలాది ఎకరాలు నిరుపేదలకు పంపిణీ.. మన శత్రుదేశం పాకిస్తాన్ నుండి విడగొట్టి 'బంగ్లాదేశ్' అనే ఒక దేశాన్ని ఏర్పాటు చేయటంలో ఇందిర ప్రధాన పాత్ర... ఇవన్నీ ఇందిరను జాతీయ అంతర్జాతీయ నాయకురాలుగా నిలబెట్టాయి. 1972లో జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇందిర పేరు మార్మోగింది. నిరుపేదల మనస్సుల్లో ఇందిర 'ఇందిరమ్మ'గా అవతరించింది. అత్యంత ప్రసిద్ధ కలిగిన నాయకురాలుగా ఎదిగిపోయిన ఇందిరను ఎదుర్కోగలిగిన, దేశంలో ఆమెను మించి పేరు ప్రఖ్యాతులున్న నాయకులెవ్వరూ లేరు. 1974లో గుజరాత్ లోని ఒక ఇంజనీరింగ్ కాలేజీలో హాస్టల్ మెస్ చార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ ప్రారంభమైన విద్యార్థుల ఆందోళన.. అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ (కాంగ్రెస్) వ్యతిరేక ఉద్యమంగా నవనిర్మాణ ఆందోళనగా రూపాంతరం చెందింది. కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నీ ఉద్యమాన్ని తీవ్రతరం చేశాయి. పైకి ఈ ఉద్యమం చిమన్ భాయ్ పటేల్ కి వ్యతిరేకంగా జరుగుతున్నట్లు కనిపించడానికి వాస్తవంగా ఇది ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమమే. తరువాత జరిగిన సంఘటనలు ఈ మరింత బలపరిచాయి.

సాక్షాత్తు జయప్రకాశ్ నారాయణ్ దిగడంతో.. దాని విలువ విపరీతంగా పెరిగింది. డెబ్బై ఏళ్ళ వయసున్న జయప్రకాశ్ సోషలిస్టు భావాలుగల స్వాతంత్ర్య సమరయోధుడు. విదేశాల్లో చదువుకున్న జయప్రకాశ్, నెహ్రూ గారికి అత్యంత సన్నిహితుడిగా గాంధీగారి ముఖ్య అనుచరుడిగా.. దేశమంతటికీ తెలిసిన వ్యక్తి.

1972లో చంబల్ లోయలోని బందిపోట్లతో సమాలోచనలు జరిపి వారి కష్టాలు తెల్పుకుని వారిని మంచి జీవితాల వైపు మళ్ళించిన జయప్రకాశ్ నారాయణ.. మరోసారి హీరోగా పతాక శీర్షికల్లో కొనియాడ! ఏనాడూ ఏ పదవీ ఆశించని ఈ గాంధేయ విప్లవకారుడు.. గుజరాత్ ఉద్యమంలోకి రావటంతో అతనికి కష్టాలు మొదలయ్యాయి!! మిగిలిన రాజకీయ వాదుల్ని చూసినట్లు ఆమె మచ్చలేని మహామనిషి జయప్రకాశం చూడలేదు కదా.. చిమన్ భాయ్ పటేల్ అవినీతికి వ్యతిరేకంగా గుజరాత్ నవనిర్మాణ సమితి ఆందోళన హింసాత్మకంగా మారటం, కఠినంగా వ్యవహరించడానికి వీల్లేకుండా జయప్రకాశ్ అందులో ముందుండటం.. వంటి కారణాల నేపథ్యంలో 1974 ఫిబ్రవరిలో చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టారు ఇందిర! సంవత్సరం గడిచినా రాష్ట్రపతి పాలనే కొనసాగుతోంది. వెంటనే ఎన్నికలు జరిపించాలంటూ మొరార్జీ స్థాయి వ్యక్తి ఆమరణ దీక్ష చేపట్టడంతో ఇందిరకు మింగలేని పరిస్థితి.

జూన్ 1975లో గుజరాత్ ఎన్నికలు జరిగాయి. ముఖ్యమంత్రిగా తొలగించబడిన చిమన్ భాయ్ పటేల్ సొంతపార్టీ పెట్టుకుని పోటీ చేసి 12 సీట్లు గెలిచారు. కాంగ్రెస్(ఓ) ('ఓ' అంటే ఆర్గనైజేషన్) జనసంఘ్ భారతీయ లోక్ దళ్ సోషలిస్టు పార్టీలు కలిసి పోటీ చేసి 88 సీట్లు గెలిచాయి. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీలో అధికారంలోకి రావాలంటే 92సీట్లు గెలవాలి. కాంగ్రెస్(ఆర్) ఇందిరాగాంధీ 75 సీట్లు గెలిచింది. చివరికి.. ఏ చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జయప్రకాశ్ నేతృత్వం వహించేంత వరకు ఉద్యమం నడిచిందో అదే చిమన్ భాయ్ పటేల్ 12 మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉద్యమం చిమన్ భాయ్ పటేల్ మీద కాదు, ఇందిరాగాంధీ మీదేనని స్పష్టమైంది!! జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమంలో దిగడంతో ఇందిరా వ్యతిరేక వర్గం వైపు బలం మొగ్గు చూపింది. ఈ ఉద్యమం ఎటువైపు దారితీసేదో ఊహించలేము కానీ మరో అనూహ్య సంఘటన దీన్ని అనుకోని మలుపు తిప్పింది. సరిగ్గా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడవుతున్న జూన్ 12, 1975 నాడే... ఇందిర శిబిరంలో మరో బాంబు పేలింది. అలహాబాద్ హైకోర్టు రాయబరేలీ నుంచి లోక్సభకు ఎన్నికైన ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పిచ్చింది. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైన రాజ్ నారాయణ్ పిటిషన్ లో చేసిన ఆరోపణలపై విచారించిన జస్టిస్ ఇందిర సిన్హా రెండు కారణాల వల్ల ఎన్నిక చెల్లదన్నారు.

1. ప్రభుత్వోద్యోగి యశపాల్ కపూర్ ఉద్యోగానికి రాజీనామా ఆమోదించబడక ముందే ఇందిరాగాంధీ ఎన్నికలో పాల్గొన్నాడనీ.

2. ఇందిర ప్రసంగించిన వేదిక ఖర్చు, వేదికకు సప్లై చేసిన విద్యుత్ చార్జీలు ప్రభుత్వమే చెల్లించిందనీ....

మిగిలిన ఆరోపణలు ఓట్లు కొన్నారనీ, హెలికాప్టర్ ఖర్చు పెట్టారనీ, ఆవు దూడ గుర్తుతో సెంటిమెంట్ రెచ్చగొట్టారనీ.. ఈ ఆరోపణల కేసు అలహాబాదు కోర్టు కొట్టివేసింది ఇందిరాగాంధీని అనర్హురాలిగా తీర్చిస్తూ.. అప్పీలు చేసుకోవటానికి కోర్టు 20 రోజుల టైమిచ్చింది కూడా..! యావద్భారతంలో ప్రతిపక్షాలన్నీ నిరసనలు మొదలయ్యాయి. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ వంటి అగ్రనాయకులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నానీ ఫాల్కీవాలా అత్యంత ప్రతిభావంతుడైన రాజ్యాంగ నిపుణుడు. ఇందిర అనర్హత చట్టం విరుద్ధమని సుప్రీంకోర్టులో ఇందిర తానే హాజరయ్యాడు. (సుప్రీంకోర్టు వేసవి సెలవుల్లో ఉంది. ఒక్క వెకేషన్ బెంచి మాత్రమే పని చేస్తోంది. అందుచేత అత్యవసరమైనా ఈ కేసు వెంటనే ఉంది. విచారించలేకపోయారు.) అప్పటిదాకా అలహాబాద్ తీర్పును 'స్టే' చెయ్యాలని నానీ ఫాల్కీవాలా బలంగా వాదించారు. న్యాయమూర్తి కృష్ణయ్యర్ కండిషనల్ 'స్టే' చేశారు.. ప్రధానమంత్రిగాను, పార్లమెంట్ సభ్యురాలిగాను కొనసాగిస్తానని.. అయితే లోక్సభ సభ్యురాలిగా ఓటు వేసే హక్కు ఉండదనీ ఆదేశాలు ఇచ్చారు! అలహాబాద్ హైకోర్ట్ తీర్పు చెప్పిన పదిరోజులకి జూన్ 22న ఈ 'స్టే' రావటంతో పూర్తి తీర్పు ఇచ్చేవరకూ 'ఇందిరా గాంధీ ప్రధాన పదవికి ఇబ్బంది లేదు' అందరూ భావించినా... అలా జరగలేదు. ఢిల్లీ రామ్ లీల మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో జయ ప్రకాశ్ నారాయణ్ మాట్లాడారు. అర్హత కోల్పోయిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వులను పాటించకూడదని మిలటరీ, పోలీసులకు సమర్పించారు. విద్యార్థులు కాలేజీలకు వెళ్ళడం మానేసి, మరో స్వాతంత్ర్య పోరాటంలోకి దూకాలన్నారు. మొరార్జీ దేశాయ్ గారు అయితే, ఒక విదేశీ జర్నలిస్టు 'ఒరియానా ఫాలసీ'తో ప్రత్యేకంగా మాట్లాడుతూ. "రేపట్నుంచి ఇందిరను ఇంట్లోంచి బైటకు రానివ్వం... రాజీనామా చేసేవరకూ ఇంట్లోకి బైటకు రాకపోకలు బంద్" అని ప్రకటించారు. ఇలా ప్రకటించిన వీరిద్దరూ ఛోటా నాయకులు కారు! ఇందిర కన్నా సీనియర్లు... పైగా ఆమె తండ్రి జవహర్ లాల్ నెహ్రూతో పని చేసిన దేశ నాయకులు!!.



25.06.1975 అర్ధరాత్రి, ఆర్టికల్ 352(1)ని అనుసరించి భారత అధ్యక్షుడు 'ఫక్రుద్దీన్ అలీ అహ్మద్' దేశంలో అత్యవసర పరిస్థితి అమలులోకి వచ్చింది. ఇందిరా ప్రెసిడెంట్ కి వ్రాసిన అత్యవసర స్థితిని సిఫార్సు చేసిన ఉత్తరంలోనే క్యాబినెట్ నిర్ణయం తీసుకోకుండానే ఈ సిఫార్సు చేస్తున్నాను, ఆవిధంగా చేయడం బిజినెస్ రూల్స్ ప్రకారం రూల్ 12కి లోబడే చేస్తున్నానని ఆమె చెప్పింది. రేపు తెల్లవారగానే క్యాబినెట్ మీటింగ్ పెడ్తున్నానని కూడా ఆ లేఖలో ప్రస్తావించారు. ఆ విధంగా రాజ్యాంగానికి లోబడే అత్యవసర స్థితి ప్రకటించబడింది. 07.11.1975న సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల బెంచ్ అలహాబాద్ తీర్పును కొట్టివేసింది (కానీ ఎమర్జెన్సీ ప్రకటించినందుకు నిరసనగా పాల్కీవాలా అభ్యర్థి తరపున వాదించలేదు). ఎమర్జెన్సీ ప్రకటించిన నెలపే... అంటే 230775న లోక్సభ ఎమర్జెన్సీ నిర్ణయాన్ని ఆమోదించింది. రెండు రోజుల చర్చ తర్వాత 336 మంది అనుకూలం గానూ, 59 మంది వ్యతిరేకం గానూ ఓటు చేశారు. ఇందిర 'ఎమర్జెన్సీ' ఉదంతం జరిగి యాభై ఏళ్ళు పూర్తయింది! ఇప్పటికీ అదొక చీకటి రాజ్యమని.. ఆమె ఒక నియంత అని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందనీ, ఆమె వ్యతిరేకులు అంటూనే ఉంటారు. రాజ్యాంగంలోంచే ఆర్టికల్ 352 తీయబడిందనీ, ఆ అధికరణం ప్రకారం ఎమెర్జెన్సీ ప్రకటించటం రాజ్యాంగ విరుద్ధమెలా అవుతుందనీ నాలాంటి వాళ్ళకనిపించినా... కాంగ్రెస్ పార్టీయే 'సారీ' చెప్పాక అది తప్పి అయివుంటుంది అనుకుని... ఇక మాట్లాడలేదు!

జూన్ 22న అలహాబాద్ హైకోర్టును సుప్రీంకోర్టు 'స్టే' చేసినా, జయప్రకాశ్ గారూ, మొరార్జీ గారూ ఇందిర రాజీనామా చేయాల్సిందేనని భీష్మించుకుని కూర్చోవటం.. దేశమంతా అల్లకల్లోలం అయిపోయేలా పోలీసులు, మిలట్రి, ప్రభుత్వదేశాలు పాటించవద్దనీ విదార్థులు కాలేజిల్లోంచి పోరాటంలోకి రావాలనీ' సాక్షాత్తు జయప్రకాశ్ స్థాయి నాయకుడు పిలుపివ్వటం.. ఏ రకంగా సమంజసమో నాకైతే అర్థంకాలేదు. 1976 మార్చిలోపు ఇందిర మళ్ళీ ఎన్నికల కెళ్ళే టైం వచ్చేస్తుంది. ఆర్నెల్ల సమయం మాత్రమే మిగిలింది ఇందిరకు. ఆర్నెల్లలో దేశ ఇందిర వ్యతిరేక ప్రచారం చేసుకునే అవకాశం ఉంది.. వెంటనే రాజీనామా చేయకపోతే 'ఇంట్లోంచి బైటకు రానివ్వం... పోలీసులు, మిలటరీ తిరగబడండి' అని అనవల్సిన అవసరమేంటో...!

యశపాల్ కపూర్ అనే 'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ' తన రాజీనామాను ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు జనవరి 13న పంపించాడు. 25171న ప్రెసిడెంట్ ఆమోద ముద్రపడింది. ఆ ఉత్తర్వుల్లోనే జనవరి 14 నుంచి అతను ఉద్యోగంలో లేడని స్పష్టంగా వుంది (విత్ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్). అయినా 25కి ముందే ఆయన ఇందిర తరపున పార్టీ మీటింగుల్లో పాల్గొన్నాడని ప్రధాని పదవి రద్దయిపోయింది. సుప్రీంకోర్టులో న్యాయమూర్తి కృష్ణయ్యర్ వంటి జడ్జి 'స్టే' ఇచ్చిన "లెక్క చేయం.. నువ్వు రాజీనామా చేయాల్సిందే" అనటం అంత పెద్ద నాయకుల స్థాయికి తగుతుందా!?

సరే.. ఎమర్జెన్సీ ఎత్తేయటం, ఎన్నికలకు పిలుపునివ్వటం, ఆ ఎన్నికల్లో ఇందిరా గాంధీ పార్టీ ఓడిపోవటం.. ఆవిడ కూడా ఎమ్.పి.గా గెలవలేకపోవటం.. నిశ్శబ్దంగా అధికార మార్పిడి జరిగిపోవటం.. ఈ చర్యలు కూడా ఆవిడ నియంత్రణలో భాగమేనా!?

1952 నుంచి ఇప్పటి వరకూ ఏ ఎన్నికల్లోనూ ఏ పార్టీ కూడా 50% ఓట్లు సంపాదించి గెలవలేదు. 1984లో ఇందిర హత్యానంతరం 404 లోక్సభ సీట్లు గెలిచినప్పుడు కూడా కాంగ్రెస్కు పోలైన ఓట్లు 50% లేవు. అలాంటిది.. ఒక 'స్టే' చెయ్యబడ్డ.. పూర్తిగా టెక్నికల్ అయిన కోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని ప్రధాని గద్దె దిగాలంటే.. ఎలాంటి దృష్టాంతం (ప్రెసిడెంట్) ఏర్పడుతుంది!?

జయప్రకాష్ నారాయణలాంటి, నెహ్రూ ఇందిరల కన్నా ప్రముఖుడైన సోషలిస్టు, అమెరికా విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో మార్క్సిజం గురించి అధ్యయనం చేసిన వామపక్షం మేధావి నాయకత్వంలో.. స్వతంత్ర, జనసంఘ వంటి క్యాపిటలిస్టు పార్టీలు నడుస్తూ, సోషలిస్టు ఇందిరను ఎలాగైనా దీంపెయ్యాలి అనుకున్నప్పుడు... లొంగిపోవాలా! తిరగబడాలా!!

ఇందిరా గాంధీ తిరగబడింది.. పర్యావసానంగా ఎన్నికల్లో ఓడిపోయింది. పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు కలిగిన వారందరూ రెండు ఏళ్ళలో ఏం పరిపాలన కలిసి చేశారో కూడా దేశం చూసింది..! 'ఇందిరాకో బులావో.. దేశ్ కో బచావో' (ఇందిరను పిలవండి దేశాన్ని కాపాడండి) అంటూ 1980లో మళ్లీ ఆమెనే పిలిచి ప్రధానమంత్రిని చేశారు. (ఇప్పటికి 352 ఆర్టికల్ చిన్న సవరణతో అలాగే వుంది. అంతర్గత అలజడులు (ఇంటర్నల్ డిస్టర్బెన్స్) కు బదులుగా సాయుధ తిరుగుబాటు (ఆర్మ్డ్ రిబిలియన్ అని సవరించారు.)



ఉండవల్లి అరుణ కుమార్
రాజమండ్రి మాజీ ఎంపీ
తూర్పుగోదావరి జిల్లా..

# అంతర్జాతీయ వేదికపై ఉగ్రరూపం

- **SCO పత్రంపై సంతకం చేయని రాజ్ నాథ్**



షాంఘై సహకార సంస్థ ( SCO) సదస్సులో చైనా, పాక్ కు షాకిచ్చారు డిఫెన్స్ మినిస్టర్ రాజ్ నాథ్ సింగ్. టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించేందుకు సీమాంతర ఉగ్రవాదాన్ని కొన్నిదేశాలు ప్రభుత్వ విధానంగా మార్చుకున్నాయని దాయాది దేశం పేరు ఎత్తకుండా చురకలు అంటించారు. సదస్సు తర్వాత విడుదల చేయాల్సిన సంయుక్త ప్రకటనలో పహల్గాం ప్రస్తావన లేకపోవటంతో దానిపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను ఎస్‌సీఓ రద్దు చేయాల్సి వచ్చింది.

చైనాలోని క్వింగ్డావోలో షాంఘై సహకార సంస్థ సభ్య దేశాల రక్షణ మంత్రుల సదస్సు జరిగింది. ఇందులో భారత్‌తోపాటు బెలారస్, చైనా, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, పాకిస్థాన్, రష్యా, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. సదస్సు అనంతరం రూపొందించిన సంయుక్త ప్రకటన ఉగ్రవాదంపై భారత కఠినవైఖరిని ప్రతిబింబించలేకపోయింది. ఎస్‌సీవో సదస్సుకు అధ్యక్షత వహించిన చైనా జమ్ముకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి ఘటనను ప్రస్తావించకుండా బలోచిస్థాన్ అంశాన్ని చేర్చి భారత్‌ను నిందించే ప్రయత్నం చేసింది. దీంతో ఉగ్రవాదంపై భారత వైఖరిని నీరుగార్చేలా ఉన్న ఆ పత్రంపై సంతకం చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాద అంశంపై సదస్సులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావటంతో సదస్సు అనంతరం రక్షణ మంత్రుల సంయుక్త ప్రకటనను ఎస్‌సీవో రద్దు చేసింది.



# అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాంశు శుక్లా!

అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్ మరో కీలక విజయాన్ని అందుకుంది. యాక్సియం 4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో విజయవంతంగా అడుగుపెట్టారు. వారి వ్యోమనౌక ఐఎస్‌ఎస్‌తో అనుసంధానమయ్యే (డాకింగ్) ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ ఘనతతో అంతరిక్ష యాత్రల్లో భారత్ తనదైన ముద్రను మరోసారి చాటింది.

శుభాంశు శుక్లా సరికొత్త రికార్డ్ సృష్టించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డులకెక్కారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో డ్రాగన్ వ్యోమనౌక అనుసంధానమయ్యే డాకింగ్ ఘట్టం విజయవంతమైంది. దీంతో శుభాంశు శుక్లా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ అభినందనలు తెలిపారు.

బుధవారం మధ్యాహ్నం 12 గంటలా ఒక నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ అంతరిక్ష ప్రయోగం కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లిన డ్రాగన్ వ్యోమనౌక 28గంటలు ప్రయాణించి ఐఎస్ఎస్‌కు చేరుకుంది. యాక్సియం4 మిషన్‌కు సంబంధించిన డాకింగ్ ప్రక్రియ పూర్తయినప్పటికీ నలుగురు వ్యోమగాములు వెంటనే ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించలేదు. కొద్దిసేపు డ్రాగన్ వ్యోమనౌకలో తనిఖీలు, సర్దుబాట్లు చేశారు. ఐఎస్ఎస్, డ్రాగన్ వ్యోమనౌకలో పీడనం ఒకే తీరులో ఉండేలా వ్యోమగాములు చేశారు. లీకేజీలేమైనా ఉన్నాయా అని పరిశీలించారు. ఆ తర్వాతే శుభాంశు బృందం అంతర్జాతీయ అంతరికక్ష ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించింది.

భూకక్ష్యలో వ్యోమనౌకలో తిరుగుతున్న సమయంలో అంతరిక్షం నుంచి లైవ్‌కాల్‌లో మాట్లాడారు శుభాంశు శుక్లా. చిన్న పిల్లాడిలా నడవడం, తినడం నేర్చుకుంటున్నానని తెలిపారు. ప్రయాణం అద్భుతంగా ఉందని చెప్పారు. దాదాపు 15 నిమిషాల పాటు లైవ్ కాల్ సాగింది.

అంతరిక్షం నుంచి అందరికీ నమస్కారం. తోటి వ్యోమగాములతో కలిసి తాను ఇక్కడ ఉండటం చాలా ఆనందంగా ఉంది. 30 రోజుల క్వారంటైన్ తర్వాత ఐఎస్ఎస్‌కు



# డ్రోన్ యుద్ధ సవాలును ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధం

చైనా తన డ్రోన్ కార్యక్రమాన్ని వేగంగా అభివృద్ధి చేస్తోంది. సమాచారం ప్రకారం, దాని వద్ద దాదాపు 10 లక్షల డ్రోన్లు ఉండవచ్చు, వీటిని దాని సరిహద్దు వ్యూహంలో చేర్చవచ్చు. మరోవైపు, పాకిస్తాన్ వద్ద 50 వేలకు పైగా డ్రోన్లు ఉన్నాయి, వీటిలో చైనా మరియు టర్కీకి చెందిన డ్రోన్లు కూడా ఉన్నాయి.

చైనా మరియు పాకిస్తాన్ నుండి పెరుగుతున్న ముప్పును ఎదుర్కోవడానికి భారతదేశం ఇప్పుడు తన డ్రోన్ సామర్థ్యాలను వేగంగా బలోపేతం చేస్తోంది. రక్షణ మంత్రిత్వ శాఖ ఈ దిశలో ఒక పెద్ద అడుగు వేసింది మరియు భారత సైన్యాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడానికి రూ. 2000 కోట్ల అత్యవసర కొనుగోలు ప్రతిపాదనను ఆమోదించింది.

ఈ డ్రోన్లు సాంకేతికతతో అమర్చబడి ఉంటాయి. వాటికి ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ (IDDIS) ఉంటుంది, ఈ వ్యవస్థ శత్రు డ్రోన్‌లను సకాలంలో గుర్తించి వాటిని తటస్థీకరించడంలో సహాయపడుతుంది.

**చైనా మరియు పాకిస్తాన్ నుండి పెరుగుతున్న ముప్పు**

చైనా తన డ్రోన్ కార్యక్రమాన్ని వేగంగా అభివృద్ధి చేస్తోంది. సమాచారం ప్రకారం, దాని వద్ద దాదాపు 10 లక్షల డ్రోన్లు ఉండవచ్చు, వీటిని దాని సరిహద్దు వ్యూహంలో చేర్చవచ్చు. అదే సమయంలో, పాకిస్తాన్ చైనా మరియు టర్కీ నుండి 50,000 కంటే ఎక్కువ డ్రోన్లను అందుకున్నట్లు నివేదించబడింది. ఈ డ్రోన్లలో చాలా వరకు నిఘా మరియు సాధ్యమయ్యే దాడులకు ఉపయోగించవచ్చు.

**స్వదేశీ తయారీపై దృష్టి**

భారతదేశం ఇకపై దిగుమతులపై మాత్రమే ఆధారపడాలని కోరుకోవడం లేదు. ప్రభుత్వం దేశంలో డ్రోన్ తయారీ సామర్థ్యాలను ప్రోత్సహిస్తోంది. ఆస్టెరియా వంటి కంపెనీలు నిఘా, పైప్‌లైన్ నిర్వహణ మరియు వ్యూహాత్మక పనుల కోసం ప్రత్యేకమైన డ్రోన్‌లను అభివృద్ధి చేస్తున్నాయి.

# ఎయిరిండియా ప్రమాదంలో బ్లాక్ బాక్స్ డేటా రికవరీ!



అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. అసలు ఫ్లైట్ ఎందుకు కూలిపోయిందనే విషయంపై బ్లాక్ బాక్స్ డేటాను సేకరించిన అధికారులు. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ డేటాను సేకరించిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో విశ్లేషిస్తోంది. అసలు విమానం కూలిపోవడానికి గల కారణాలు ఈ బ్లాక్ బాక్స్ సమాచారాన్ని విశ్లేషించిన తర్వాత వెలియనుంది. దీంతో ఇప్పుడు దర్యాప్తు ఆసక్తికరంగా మారింది.

ఈనెల 12న అహ్మదాబాద్ లో ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 272 మంది చనిపోయారు. ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. అతడు ఎలా బతికాడనే విషయంపై విస్మయానికి గురయ్యాడు. దేవుడి దయ వల్లనే తాను పెను ప్రమాదం నుంచి బయటపడ్డానని చెప్పారు. దానికి సంబంధించిన కారణాల కోసం దర్యాప్తు బృందాలు విశ్లేషణ కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రమాదం జరిగిన కొన్ని రోజులకే ఘటనా స్థలంలో నుంచి బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకోగా.. అది ధ్వంసం అయిపోయింది. దాన్ని అమెరికాకు పంపించి డేటా రికవరీ చేస్తారనే ప్రచారం జరిగింది. అదేమీ లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు.. ఆ బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆ బ్లాక్ బాక్స్ నుంచి డేటాను పూర్తిగా డౌన్ లోడ్ చేసినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. దీంతో అందులో సమాచారాన్ని విశ్లేషిస్తే.. విమాన ప్రమాదానికి కారణాలు ఏంటో తెలిసిపోనుంది.

విమాన ప్రమాద కారణాలను కనుగొనేందుకు బ్లాక్ బాక్సుల నుంచి డేటాను దర్యాప్తు అధికారులు విజయవంతంగా వెలికితీశారు. బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ పైకప్పు, శిథిలాల నుంచి లభ్యమైన ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ డేటాను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అధికారులు విశ్లేషిస్తున్నారు. విమానం కెప్టెన్ సభర్వాల్ మేడే కాల్ వివరాలు.. విమానం ఇంజిన్ పనిచేయకపోవడం లేదా సిస్టమ్ వైఫల్యం వంటి కారణాలపై ఈ డేటా కీలకంగా పనిచేస్తుందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో విమానయాన భద్రతా సమస్యలపై పార్లమెంటరీ కమిటీ కూడా సమావేశం కానుంది. దీంతో విమాన ప్రమాదానికి గల కారణాలు త్వరలోనే బహిర్గతం కానుంది.

ప్రమాదంలో ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ దెబ్బతినడంతో అందులోని డేటాను తిరిగి పొందడంపై మొదట అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నిపుణులు చేసిన అద్భుతమైన కృషితో క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్, మెమరీ మాడ్యూల్‌ను సురక్షితంగా వెలికితీసి.. పూర్తి డేటాను డౌన్‌లోడ్ చేశారు. బీజే మెడికల్ హాస్టల్ పైకప్పుపై ఒకటి.. విమాన ప్రమాద శిథిలాల నుంచి మరొకటి రెండు బ్లాక్ బాక్స్‌లు లభ్యం అయ్యాయి. వాటిని ఢిల్లీలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ ల్యాబ్‌కు మంగళవారం తరలించారు. డేటా వెలికితీత అదే రోజు ప్రారంభం కాగా.. బుధవారం నాటికి పూర్తి అయిందని అధికారులు తెలిపారు.

కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ డేటా ద్వారా కాక్‌పిట్ సంభాషణలు.. పైలట్ల ప్రతిస్పందనలు, పరిసర శబ్దాలు వంటి కీలక సమాచారం లభిస్తుంది. అదే విధంగా ఫ్లైట్ డేటా రికార్డర్ ద్వారా.. విమానం ఎత్తు, వేగం, ఫ్లైట్ కంట్రోల్ ఇన్‌పుట్‌లు, ఇంజిన్ పనితీరు వంటి విషయాలు తెలియనున్నాయి. ఈ బ్లాక్ బాక్స్ డేటాను విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి దారితీసిన సంఘటనలు తెలుసుకుని.. విమానయాన భద్రతను పెంపొందించడానికి కారణాలను గుర్తిస్తామని ప్రభుత్వం తెలిపింది.

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన 36 సెకన్లలో కూలిపోగా.. ఆ స్వల్ప వ్యవధిలో ఏం జరిగిందనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగిలింది. ప్రమాదానికి కొన్ని సెకన్ల ముందు కెప్టెన్ సభర్వాల్ అహ్మదాబాద్ ఏటీసీకి 'మేడే, మేడే...' అని డిస్ట్రెస్ కాల్ చేసినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. విమానం పవర్, థ్రస్ట్ కోల్పోయినట్లు కూడా కెప్టెన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ వివరాలను కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ వెల్లడిస్తుంది. ఇది ఇంజిన్ వైఫల్యంపై దర్యాప్తు అధికారులు దృష్టి సారిస్తున్నారు.

భద్రతా చర్యలపై పార్లమెంటరీ కమిటీవిమానయాన రంగంలో భద్రతా సమస్యలు, విమానాల నిర్వహణ లోపాలపై చర్చించడానికి వచ్చే వారం ఒక పార్లమెంటరీ కమిటీ సమావేశం కానుంది. ప్రభుత్వ అధికారులు, ఎయిర్‌లైన్ ప్రతినిధులు, బోయింగ్ ఎగ్జిక్యూటివ్‌లు ఈ కమిటీ ముందు హాజరై.. కమిటీ అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నారు. విమానయాన రంగంలో చాలా లోపాలు ఉన్నాయని.. ఇక విమానాల నిర్వహణ ఆందోళన కలిగించే అంశమని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# విశాఖకు కాగ్నిజెంట్





ఏపీకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవతో సాగరతీరంలో భారీగా ఇన్వెస్ట్ చేసేందు బడా కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా విశాఖపట్నంలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేయబోతున్నామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. కాపులుప్పాడ ఐటీ హిల్‌స్‌లో 22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నామని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కాగ్నిజెంట్ విస్తరణకు పూర్తి సహకారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖకు పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. కాగ్నిజెంట్ ద్వారా 8 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపింది. 2026కల్లా కార్యకలాపాలు ప్రారంభించి 2029 నాటికి తొలిదశ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖలో ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు కాగ్నిజెంట్ ముందుకు వచ్చింది. రూ.1,582 కోట్ల పెట్టుబడితో వేలాది మంది యువతకు ఉద్యోగాలను కల్పించనుంది. ఈ మేరకు కాగ్నిజెంట్ పంపిన ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.1,370 కోట్ల పెట్టుబడులతో 12 వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా విశాఖలో కార్యాలయం స్థాపనకు టీసీఎస్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపేసింది. ఈ కంపెనీకి కూడా ఎకరా 99 పైసలు చొప్పున దాదాపు 22 ఎకరాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. విశాఖకు ఈ రెండు కంపెనీల రాకతోనే 20,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇన్ని వేలమంది ఉద్యోగుల తో పాటు వారి కుటుంబాలు విశాఖకు తరలి వస్తే నగర విస్తరణ, ఆర్థిక కార్యకలాపాలు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహించుకోవచ్చని మంత్రి లోకేష్ తెలిపారు. కంపెనీల రాకతో విశాఖ నగరం రూపురేఖలు మారిపోతాయని ఐటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భౌగోళికంగా సముద్ర తీరాన ఉండటం, భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుండటం.. ఐటీ కంపెనీల రాకతో ముంబై తరహా కాస్మోపాలిటన్ సిటీగా విశాఖ మారుతుందంటున్నారు.





# ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలపై ఈసీ చర్యలు

దేశంలో రాజకీయ పార్టీగా నమోదు చేసుకుని, ఆరేళ్లుగా ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా సైలెంట్ గా ఉన్న పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. 2019 నుంచి ఇప్పటివరకు ఒక్క ఎన్నికలో కూడా పాల్గొనని 345 గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి, వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఈసీ తెలిపింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఈ పార్టీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్ర స్థాయిలో వాటి కార్యాలయాలు కూడా ఉనికిలో లేవని ఎన్నికల సంఘం తన పరిశీలనలో గుర్తించింది. ఈ నేపథ్యంలోనే సదరు పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం దగ్గర దాదాపు 2,800కు పైగా గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి.

# B2 లాంటి బాంబర్లతో చైనా ఎందుకు ఆందోళన చెందుతోంది?

ఇరాన్ యుద్ధం తర్వాత B2 లాంటి బాంబర్లు లేకపోవడంపై డ్రాగన్ కంట్రీ తెగ ఆందోళన చెందుతుంది. B2 బాంబర్ సామర్థ్యం చూసి ఆశ్చర్యపోయింది. ఇరాన్ అణు కేంద్రంపై దాడి చేయడానికి ఉపయోగించిన B2 బాంబర్ విధ్వంసం చూసి చైనా సైనిక నిపుణులు ఆశ్చర్యపోతున్నారు. ఇరాన్ అణు కేంద్రంపై అమెరికన్ బి2 బాంబర్ల దాడి యొక్క వినాశకరమైన ప్రభావాన్ని చూసి చైనా దిగ్భ్రాంతి చెందింది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన విమానాలు కూడా ఉండాలని చైనా భావిస్తోంది. చైనా ప్రస్తుతం ఆరవ తరం విమానాలను తయారు చేస్తున్నప్పటికీ, బి2 వంటి బాంబర్ లేకుండా నేటి యుద్ధంలో మనుగడ సాగించలేమని చైనా రక్షణ నిపుణులు భావిస్తున్నారు

**చైనా దగ్గర ఆరోతరం యుద్ధ విమనాలే**

ఆరో తరం యుద్ధ విమానాలు.. దీర్ఘశ్రేణి క్షిపణులతో చైనా పురోగతి సాధిస్తున్నప్పటికీ, B2 బాంబర్ వంటి విమానాలు ప్రపంచంలో ఎక్కడైనా దాడి చేయగల సామర్థ్యం వాటి సొంతం. అణు నిరోధకతను దృష్టిలో ఉంచుకుని ఈ విమానాలు చైనాకు అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు. బి2 బాంబర్ లాంటి వ్యూహాత్మక విమానాలపై చైనా ఫోకస్ పెట్టింది.



**స్టెల్త్ బాంబర్ విమానం H-20 పై ఫోకస్**

7 గంటల పాటు సాగిన మిషన్‌లో ఏడు B2 బాంబర్లు దాదాపు 27,000 కి.మీ (16,700 మైళ్ళు) ప్రయాణించాయి. వైమానిక ట్యాంకర్లు సహా 100 కి పైగా ఇతర విమానాలు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. చైనా ప్రస్తుతం తన తదుపరి తరం స్టెల్త్ బాంబర్ విమానం H20 పై పని చేస్తోంది. ఈ విమానం ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. ఈ సందర్భంలో, అమెరికా వైమానిక దళం యొక్క ఆపరేషన్ ఈ యుద్ధ విమానాల ప్రాముఖ్యతను చూపించిందని చైనా రక్షణ నిపుణులు తెలిపారు. చైనాకు చెందిన జియాన్ హెచ్20 అనేది సబ్‌సోనిక్ స్టెల్త్ బాంబర్ విమానం. దీనిని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వైమానిక దళం కోసం అభివృద్ధి చేస్తున్నారు. ఇది డ్రాగన్ యొక్క మొట్టమొదటి వ్యూహాత్మక బాంబర్. ఇది అమెరికాకు చెందిన బి2 స్పిరిట్ , బి21 రైడర్ వంటి విమానాలతో పోటీ పడేలా రూపొందించబడింది.

**2030 నాటికి చైనాకు H-20 బాంబర్ విమానం**

2030 నాటికి స్టెల్త్ బాంబర్ H20 విమానం అందుబాటులోకి రావొచ్చు. ఇది వ్యూహాత్మక సైనిక సామర్థ్యాలను పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. యుఎస్ వైమానిక దళం యొక్క బి 2 పరిధి 10,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ. ఇది ఒక ఖండం నుండి మరొక ఖండం వరకు దాడి చేయగలదు. B2, B1B , B52 అన్నీ అమెరికా సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుతం చైనాకు ఈ దీర్ఘశ్రేణి వ్యూహాత్మక దాడి చేసే సామర్థ్యం లేదు. ప్రస్తుతం ప్రపంచంలో అమెరికా, రష్యా , చైనా మాత్రమే దీర్ఘశ్రేణి వ్యూహాత్మక బాంబర్లను కలిగి ఉన్నాయి. ఈ ఫైటర్ జెట్‌లకు చాలా బరువైన దీర్ఘశ్రేణి ఆయుధాలను మోయగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. అమెరికా , రష్యా దాదాపు 100 వ్యూహాత్మక బాంబర్ల సముదాయాన్ని కలిగి ఉన్నాయి. ఇవి భూమి, సముద్రం, ఆకాశం వంటి కీలకమైన భాగం .. సుదూర ఖచ్చితమైన దాడులు చేయగలవు. నిజంగా బలమైన అణుశక్తి ఒక త్రిభుజంపై ఆధారపడి ఉంటుంది. 1960 వరకు చైనా బాంబర్ విమానాల రేసులో లేదు.

సోవియట్ Tu16 యొక్క లైసెన్స్‌నిర్మిత వెర్షన్ అయిన H6తో ఇది ప్రారంభమైంది. తరువాతి సంవత్సరాల్లో, దాని పరిధి , పేలోడ్‌ను పెంచడానికి దీనిని అప్‌గ్రేడ్ చేశారు.

చైనా యొక్క H6K , H6N విమానాలలో, దాని ఎగిరే పరిధిని 8,000 కి.మీ.లకు పెంచారు. దీనికి లక్ష్యాన్ని ఛేధించే.. అణ్వాయుధ దాడి సామర్థ్యం అమర్చబడింది. దీని వలన H6N చైనా యొక్క మొట్టమొదటి నిజమైన వ్యూహాత్మక బాంబర్‌గా నిలిచింది. ఈ ప్రయత్నంలో రెండవ భాగం చాలా కాలంగా ఎదురుచూస్తున్న H20. ఇది PLA సామర్థ్యాలను US , రష్యాతో సమానంగా తీసుకువస్తుంది.

# వరుసగా రెండోరోజూ ఇన్వెస్టర్ల బొనాంజా



మూర్తి నాయుడు పాదం
నిఫ్ట్ మాస్టర్
స్టాక్ మార్కెట్ అనలిస్ట్



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం దుమ్మురేపాయి. వరుసగా రెండోరోజూ అదరగొట్టాయి. నేడు భారీగా లాభపడ్డాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం, ఇరాన్‌తో వచ్చే వారం ఒప్పందం కుదురుతుందని ట్రంప్ ప్రకటించడం, ఎఫ్ఐఐలు తిరిగి పెట్టుబడులు పెట్టడం, రూపాయి మరింత బలపడటం, డాలర్ ఇండెక్స్ పడిపోవడం, హెవీ వెయిట్స్‌లో కొనుగోళ్లు పెరగడమే ఇందుకు కారణాలు. నేడు ఫైనాన్స్, మెటల్స్ షేర్లు పుంజుకున్నాయి. మొత్తంగా నిఫ్టీ 304, సెన్సెక్స్ 1000 పాయింట్ల మేర లాభపడ్డాయి. నిఫ్టీ 25,549 వద్ద ముగియడం శుభపరిణామం.క్రితం సెషన్లో 82,755 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ గురువారం 82,882 వద్ద మొదలైంది. 82,816 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 83,812 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 1000 పాయింట్ల లాభంతో 83,755 వద్ద ముగిసింది. 25,268 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 25,259 వద్ద కనిష్ఠ, 25,565 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 304 పాయింట్లు పెరిగి 25,549 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 585 పాయింట్లు ఎగిసి 57,206 వద్ద స్థిరపడింది. నిఫ్టీ50లో 42 కంపెనీలు లాభపడగా 8 నష్టపోయాయి. శ్రీరామ్ ఫైనాన్స్, జియో ఫైనాన్స్, టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్, హిందాల్కో టాప్ గెయినర్స్. డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, విప్రో, ఎస్బీఐ, హీరోమోటో ఎక్కువ నష్టపోయాయి. మెటల్, చమురు, ఫైనాన్స్, ప్రైవేటు బ్యాంకు, కన్జూమర్ డ్యురబుల్స్, ఆటో, పీఎస్‌యూ బ్యాంకు, హెల్త్‌కేర్ సూచీలు ఎక్కువ ఎగిశాయి. మీడియా, రియాల్టి, ఐటీ సూచీలు ఎరుపెక్కాయి.ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ సెల్లర్లతో పోలిస్తే బయ్యర్లకు కాస్త ఎక్కువ అనుకూలంగా మారింది. మొత్తం 2975 స్టాక్స్ ట్రేడవ్వగా 1474 లాభపడ్డాయి. 1397 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 69 షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 22 షేర్లు తాకాయి. అప్పర్ సర్క్యూటును 77, లోయర్ సర్క్యూటును 58 చేరాయి.క్రూడాయిల్ ధరలు తగ్గముఖం పట్టడంతో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐవోసీ షేర్లు పుంజుకున్నాయి. డాలరుతో పోలిస్తే రూపాయి 39పైసలు బలపడి 85.70 వద్ద స్థిరపడింది. గ్లోబ్ సివిల్ ప్రాజెక్టు ఐపీవోకు మూడు రోజు మధ్యాహ్నానికి 74.44 రెట్ల స్పందన లభించింది. రెండో రోజు మధ్యాహ్నానికి హెచ్‌డీబీ ఫైనాన్స్ ఐపీవోకు 0.86 రెట్ల స్పందన వచ్చింది. బెంగళూరు జీసీసీలో అస్ట్రాజెనికా రూ.166 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 400 కొత్త ఉద్యోగాల సృష్టి జరగనుంది. ఈక్విటీ, డెట్ రూపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.6000 కోట్ల వరకు సమీకరించనుంది. మూడో రోజు మధ్యాహ్నానికి కల్పతరూ ఐపీవోకు 2.08 రెట్ల స్పందన లభించింది. రుణ రూపంలో రూ.10,000 కోట్లు, క్యూఐపీ పద్ధతిన రూ.1000 కోట్లు సమీకరించేందుకు కెన్‌ఫిన్ హోమ్స్ బోర్డు ఆమోదం తెలిపింది. రూ.2,600 కోట్ల విలువతో పైన్‌ల్యాబ్స్ సెబీ వద్ద ఐపీవో పేపర్లను సబ్మిట్ చేసింది. రూ.1430 టార్గెట్ ధరతో టెక్ మహీంద్రాకు సిటీ సెల్ రేటింగ్ ఇచ్చింది.

**HDFC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్**

HDFC లైఫ్ బలమైన Q4 FY25 ని నివేదించింది, నికర లాభం గత సంవత్సరంతో పోలిస్తే 16% పెరిగి ₹476.54 కోట్లకు చేరుకుంది. FY25 పూర్తి సంవత్సరానికి, నికర లాభం 15% పెరిగి ₹1,802 కోట్లకు చేరుకుంది. కంపెనీ తన మార్కెట్ వాటాను విస్తరిస్తూనే ఉంది మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తన పరిధిని మరింతగా పెంచుకోవడంపై దృష్టి సారించింది, 90% కంటే ఎక్కువ సేవా అభ్యర్థనలు స్వీయ సేవ ద్వారా నిర్వహించబడతాయి. నిర్వహణ ఈ రంగం యొక్క అగ్రశ్రేణి వృద్ధిని స్థిరంగా అధిగమించాలని మరియు ప్రతి 4 నుండి 4.5 సంవత్సరాలకు డబుల్ కీ మెట్రిక్‌లను లక్ష్యంగా పెట్టుకుంది. FY25 కోసం కంపెనీ ఒక్కో షేరుకు ₹2.10 తుది డివిడెండ్‌ను కూడా ప్రకటించింది.

**జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (JFS)**

JFS Q4 FY25లో స్థిరమైన పనితీరును నివేదించింది, ఏకీకృత నికర లాభం గత సంవత్సరంతో పోలిస్తే 2% పెరిగి ₹316 కోట్లకు చేరుకుంది. కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం గత సంవత్సరంతో పోలిస్తే 18% పెరిగి ₹493 కోట్లకు చేరుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి, బోర్డు ఒక్కో షేరుకు ₹0.50 డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. JFS తన ఆర్థిక సేవల అడుగుజాడలను దూకుడుగా విస్తరిస్తోంది, రిలయన్స్ ఇండస్ట్రీస్ యొక్క విస్తారమైన పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకుంటోంది. కంపెనీ తన జియోఫైనాన్స్ యాప్ మరియు మైజియో యాప్‌లో ఏకీకరణతో డిజిటల్‌ఫస్ట్ విధానంపై దృష్టి సారించింది. ఉత్పత్తి ప్రారంభాలు మరియు బలోపేతం చేయబడిన పంపిణీతో రుణాలు తీసుకోవడం, పెట్టుబడి పెట్టడం, లావాదేవీలు చేయడం మరియు రక్షణ ద్వారా వృద్ధిని పెంచడం దీని ముఖ్య వ్యూహాలలో ఉన్నాయి.

**ఎటర్నల్ లిమిటెడ్. (జొమాటో పేరెంట్)**

జొమాటో యొక్క మాతృ సంస్థ అయిన ఎటర్నల్ ఇటీవలి నెలల్లో గణనీయమైన స్టాక్ పనితీరును చూసింది. "ఓవర్ వెయిట్" రేటింగ్‌ను కొనసాగించే మోర్గాన్ స్టాన్లీ వంటి బ్రోకరేజ్‌ల నుండి వచ్చిన బుల్లిష్ నివేదికల ద్వారా సానుకూల సెంటిమెంట్ నడపబడుతుంది. ఫుడ్ డెలివరీ మరియు క్విక్ కామర్స్ విభాగాలలో కంపెనీ నాయకత్వ స్థానం కీలకమైన డ్రైవర్‌గా పరిగణించబడుతుంది. వేగవంతమైన కస్టమర్ సముపార్జన మరియు పెరుగుతున్న అడ్రస్ చేయగల మార్కెట్ ద్వారా మద్దతు ఇవ్వబడిన మరింత అప్‌సైడ్ సంభావ్యత ఉందని విశ్లేషకులు విశ్వసిస్తున్నారు. కంపెనీ బలమైన బ్యాలెన్స్ షీట్ మరియు ఖర్చుసమర్థవంతమైన కార్యకలాపాలు కూడా కీలకమైన సానుకూలతలు. సాంకేతిక విశ్లేషణ బలమైన ఊపును సూచిస్తుంది.

**బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్.**

బజాజ్ ఫిన్‌సర్వ్ బలమైన Q4 FY25 ని నివేదించింది, ఏకీకృత మొత్తం ఆదాయంలో 14% YYY పెరుగుదల ₹36,596 కోట్లకు మరియు ఏకీకృత నికర లాభంలో 14% పెరుగుదల ₹2,417 కోట్లకు చేరుకుంది. బజాజ్ ఫిన్‌సర్వ్ పనితీరుకు రుణాలు, భీమా మరియు సంపద నిర్వహణలో దాని వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో మద్దతు ఇస్తుంది. కంపెనీ డిజిటల్ పరివర్తన మరియు కార్యాచరణ సామర్థ్యంపై దృష్టి పెట్టింది. దాని రుణ వ్యాపారంలో బలమైన వృద్ధి మరియు కస్టమర్‌కేంద్రీకృత విధానం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక సేవల ప్రకృతి దృశ్యంలో స్థిరమైన వృద్ధికి అనుకూలంగా ఉంటుంది. కంపెనీ షేరుకు ₹1 తుది డివిడెండ్‌ను కూడా ప్రకటించింది.

**టాటా స్టీల్ లిమిటెడ్.**

టాటా స్టీల్ Q4 FY25 కోసం ఏకీకృత నికర లాభంలో గణనీయమైన పెరుగుదలను నివేదించింది, ఇది 117% YYY పెరిగి ₹1,201 కోట్లకు చేరుకుంది, ఇది వీధి అంచనాలను అధిగమించింది. టాటా స్టీల్ భారతదేశంలో కొత్త బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడం మరియు UKలో పరివర్తన కార్యకలాపాలతో సహా దాని ఆపరేటింగ్ భౌగోళికాలలో వ్యూహాత్మక పరివర్తనలపై దృష్టి సారించింది. కంపెనీ భారతదేశంలో ఇప్పటివరకు అత్యధిక డెలివరీలను సాధించింది మరియు దాని వ్యయ పరివర్తన కార్యక్రమం కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ మరియు సుంకాల సంబంధిత సవాళ్లతో కూడిన సంక్లిష్టమైన ప్రపంచ వాతావరణం ఉన్నప్పటికీ, పోటీతత్వాన్ని పెంచుకునే సామర్థ్యంపై కంపెనీ నమ్మకంగా ఉంది.



## వడ్డీరేట్లు తగ్గించాలని బ్యాంకులకు ఆర్బీఐ సూచన

రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులను కోరింది. జూన్ 6న ఆర్‌బీఐ రెపో రేటును 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీంతో మొత్తం తగ్గించిన విలువ 100 బేసిస్ పాయింట్లకు చేరుకుంది. దీనిని కస్టమర్లకు బదలాయింపు చేసేందుకు బ్యాంకులు వేగంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ సూచించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఇందుకు అనుకూలంగా ఉన్నాయని వెల్లడించింది.

జూన్ నెలలో ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా సాగాయని ఆర్‌బీఐ నివేదిక తెలిపింది. పరిశ్రమలు, సేవల రంగం బలంగా ఉన్నాయి. 202425 సంవత్సరంలో వ్యవసాయ రంగంలోనూ చక్కని పురోగతి కనిపించింది. అంతేకాకుండా ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ నిర్దేశిత లక్ష్యం 4.0 కన్నా తక్కువే ఉంది.

ఒకవైపు భారత ఆర్థిక వ్యవస్థ అదరగొడుతుంటే మరోవైపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాత్రం అనిశ్చితిలో ఉందని ఆర్‌బీఐ హెచ్చరించింది. వాణిజ్య విధానాల్లో అస్పష్టత, దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ మార్కెట్లను కలవరపెడుతున్నాయంది. ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం తర్వాత మార్కెట్లలో అస్థిరత మరింత పెరిగిందని నివేదిక పేర్కొంది. ఏదేమైనా బ్యాంకులను వడ్డీరేట్లను తగ్గించడం వల్ల రుణ గ్రహీతలకు సౌలభ్యంగా ఉంటుందని, ఇది ఆర్థిక వృద్ధిని పెంచేందుకు దోహదపడుతుందని ఆర్బీఐ భావిస్తోంది.

## సెబీ వద్ద ఐపీవో పేపర్లు సబ్మిట్ చేసిన పైన్ ల్యాబ్స్



ఫిన్‌టెక్ యునికార్న్ పైన్ ల్యాబ్స్ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. జూన్ 26న సెబీ వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని దాఖలు చేసింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 2,600 కోట్లు (సుమారు $304 మిలియన్లు) సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా ప్రీ ఐపీవో ప్లేస్‌మెంట్ రూ.520 కోట్లను సమీకరించేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే సంస్థలో పెట్టుబడి పెట్టిన పేపాల్, మాస్టర్‌కార్డ్, పీక్ ఎక్స్‌వీ పార్ట్‌నర్స్, మాక్రిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ పెట్టుబడిదారులు 14.78 కోట్ల షేర్లను (147.8 మిలియన్ షేర్లు) విక్రయించనున్నారు.

కొత్త షేర్ల జారీ నుంచి వచ్చే నిధులను కంపెనీ రుణ చెల్లింపులు, క్విక్సిల్వర్ సింగపూర్, పైన్ పేమెంట్ సొల్యూషన్స్ మలేషియా, పైన్ ల్యాబ్స్ యూఏఈ వంటి అనుబంధ సంస్థలలో పెట్టుబడులకు ఉపయోగించనుంది. ఈ ఐపీఓను యాక్సిస్ క్యాపిటల్, మోర్గాన్ స్టాన్లీ, సిటీ, జె.పి. మోర్గాన్, జెఫరీస్ వంటి బ్యాంకులు మేనేజ్ చేస్తున్నాయి.

2024 జూన్‌లో పైన్ ల్యాబ్స్ విలువను రూ. 8,300 కోట్లుగా అంచనా వేయడం గమనార్హం. కంపెనీ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,743 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఏదేమైనా ఫిన్‌టెక్ రంగంలో పెరుగుతున్న ఆసక్తిని ఈ ఐపీఓ ప్రతిబింబిస్తోంది. గ్రో, ఫోన్‌పే వంటి ఇతర ఫిన్‌టెక్ కంపెనీలూ ఐపీఓల ద్వారా నిధులు సమీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.



## రిలయన్స్ డిఫెన్స్ జాక్ పాట్

అనిల్ అంబానీ జాక్ పాట్ కొట్టారు. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీ రిలయన్స్ డిఫెన్స్ జర్మనీ రక్షణ రంగ సంస్థ రైన్ మెటల్ వాఫే మ్యూనిషన్ జీఎంబీహెచ్ నుంచి రూ.600 కోట్ల విలువైన ఆర్డర్ దక్కిచుకుంది. హైటెక్ కమ్యూనికేషన్ విభాగంలో ఇది అతిపెద్ద ఎగుమతి కాంట్రాక్ట్ గా కంపెనీ తెలిపింది. ఆర్డర్ గ్లోబల్ డిఫెన్స్ , యుద్ధ సామాగ్రి విభాగంలో కంపెనీ కీలక మైలురాయి అభివర్షించింది. అంతర్జాతీయ స్థాయిలో రక్షణ, యుద్ధ సామాగ్రి సరఫరా చైన్ లో విశ్వసనీయ భాగస్వామిగా రిలయన్స్ డిఫెన్స్ మరింత స్ట్రాంగ్ గా ఉన్నట్టు తెలిపింది. ఈ డీల్ తో రిలయన్స్ షేర్లు దూసుకుపోతున్నాయి.




## బైక్స్‌కు టోల్ ఛార్జీలు?

టూవీలర్స్ పై టోల్ ఛార్జీలు వసూలు చేసేందుకు రంగం సిద్ధమైందని సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరిగింది. జులై 16 నుంచి టోల్ ఛార్జీలు వసూలు చేస్తారనే టాక్ నడిచింది. ఈ నేపథ్యంలో కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ద్విచక్ర వాహనాలపై ఛార్జీలు వేసే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని తెలిపింది. బైక్స్, స్కూటర్లు నేషనల్ హైవేలపై టోల్ ఫ్రీ సదుపాయం కొనసాగుతుందని ఎన్ హెచ్ఏఐ స్పష్టం చేసింది. అసత్య ప్రచారాలను నమ్మొద్దని సూచించింది. ఫేక్ న్యూస్ పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆగ్రహం వ్యక్తం చేశారు.




## నా జీవితంలో అదే పెద్ద రిస్క్ : ముఖేష్ అంబానీ

రిలయన్స్ జియో ద్వారా 2016లో టెలికం రంగంలోకి పునఃప్రవేశించడం తాను జీవితంలో తీసుకున్న అతిపెద్ద రిస్క్ అని ముకేశ్ అంబానీ తెలిపారు. ఒకవేళ నిపుణులు అంచనా వేసినట్లు రిలయన్స్ జియో ఆర్థికంగా విఫలమైనప్పటికీ, భారత్‌ను డిజిటలీకరించడంలో పోషించిన పాత్రకుగాను కంపెనీ ఇప్పటికీ విలువైనదిగా ఉండేదన్నారు. అంతర్జాతీయ కన్సల్టింగ్ సేవల దిగ్గజం మెకిన్సే అండ్ కోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంబానీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో 4జీ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వేల కోట్ల రూపాయల సొంత నిధులను పెట్టుబడిగా పెట్టిందన్నారు. జియో ప్రస్తుతం 47 కోట్లకు పైగా కస్టమర్లతో దేశంలోనే అతిపెద్ద టెలికం కంపెనీగా ఉంది.



# ఇక వదిలేయండి అంటూ.. టీమిండియాకు గావస్కర్ సూచన

ఐదు టెస్టుల సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న టీమిండియా ఫస్ట్ మ్యాచ్ లో ఓటమిపాలైంది. జులై 2 నుంచి బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్టు స్టార్ట్ అవ్వనుంది. ఈ నేపథ్యంలో టీమిండియాకు భారత మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ కీలక సూచన చేశారు. ప్రస్తుతం భారత జట్టు కొన్ని రోజులు విరామం తీసుకోవాలన్నారు. ఆ తర్వాత మాత్రం రెండో టెస్టు కోసం పూర్తిస్థాయిలో ప్రాక్టీస్ లో నిమగ్నం కావాలని అన్నారు. రెండో టెస్టులో బుమ్రా ఆడినా ఆడకపోయినా మణికట్టు స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలన్నారు. ఫిట్‌నెస్ సమస్యల దృష్ట్యా బుమ్రా ఈ సిరీస్ లో మూడు మ్యాచ్‌లే ఆడతాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఇది వరకే పేర్కొన్న సంగతి తెలిసిందే. భారత ఆటగాళ్లు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలి. కానీ, తర్వాత చాలా సీరియస్‌గా ప్రాక్టీస్ చేయాలి. ఆప్షనల్ ప్రాక్టీస్ విధానాన్ని పక్కనపెట్టండి. మ్యాచ్‌లు ఆడటం కోసం ఇక్కడికి వచ్చారు. కాబట్టి.. మంచి ప్రదర్శన చేసే విధంగా ప్రాక్టీస్ చేయండి. ఛతేశ్వర్ పుజారా ఇండియా టీమ్ లో ఉన్నప్పుడు ఆప్షనల్ ప్రాక్టీస్ సభ్యుల్లో ఒకడిగా ఉన్నాడు. కానీ, అతడు ప్రాక్టీస్‌కు వెళ్లేవాడు. కోచింగ్ స్టాఫ్ వద్దని చెప్పినా వినకుండా సాధన చేసేవాడు. ప్రస్తుతం పుజారా ఈ జట్టులో లేడు. రెండో టెస్టు కోసం ఫైనల్ టీమ్ లో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరముంది. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌గా ఉన్నా లేకపోయినా కుల్‌దీప్ యాదవ్‌ను ఫైనల్ టీమ్‌లోకి తీసుకోవాలి. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కుల్‌దీప్ వస్తాడని భావిస్తున్నా. ఎందుకంటే బర్మింగ్‌హమ్ పిచ్ మణికట్టు స్పిన్నర్‌కు కొంత అనుకూలిస్తుంది. ప్రస్తుతానికైతే సాయి సుదర్శన్, కరుణ్ నాయర్‌లను ఫైనల్ టీమ్ నుంచి తప్పించొద్దు. రెండో టెస్టులో అనుకున్న ఫలితం రాకపోతే వీరిద్దరిలో ఒకరిపై వేటు పడొచ్చు. అలాంటి పరిస్థితి వస్తే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఇవ్వాలి. సుందర్ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వస్తే బ్యాటింగ్ లైనప్ మరింత దృఢంగా మారుతుంది. అంతేకాకుండా బౌలింగ్ విభాగానికి మరికొంత వైవిధ్యాన్ని తీసుకొస్తుంది అని సునీల్ గావస్కర్ పేర్కొన్నారు. ప్రజంట్ ఆయన చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మరి వీటిని టీమిండియా హ్యాండిల్ చేస్తుందా లేదా అనేది చూడాలి.

# ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పొట్టి క్రికెట్, టెస్టులకు వీడ్కోలు తెలిపిన రోహిత్ శర్మ రెండేళ్ల క్రితం వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి తనను ఎంతో బాధించిందని అన్నాడు. సొంతగడ్డపై విశ్వవిజేతగా నిలవాలనుకున్న తమ కలల్ని ఆస్ట్రేలియా నాశనం చేసిందని.. ఆ ఓటమికి టీ20 వరల్డ్ కప్‌లో ప్రతీకారం తీర్చుకున్నామని రోహిత్ అన్నారు. ఐసీసీ టోర్నమెంట్లలో వరుసగా రెండో ఫైనల్ చేరిన భారత జట్టు.. వెస్టిండీస్ గడ్డపై ఆసీస్ గోడను బద్దలు కొట్టిన తీరును రోహిత్ వివరించాడు. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో మాకు ఆస్ట్రేలియా షాకిచ్చింది. అహ్మదాబాద్ వేదికగా నవంబర్ 19న జరిగిన టైటిల్ పోరులో ఆసీస్ మా కలల్ని కూల్చింది. ఆ ఓటమిని జీర్ణించుకోలేకపోయాం. అందుకే ఆ జట్టుకు మేము రిటర్న్ గిఫ్ట్‌గా అంతే బాధను ఇవ్వాలనుకున్నాం. ఇదే విషయం గురించి ఎప్పుడూ డ్రెస్సింగ్ రూమ్‌లో మాట్లాడుకునేవాళ్లం. టీ20 వరల్డ్ కప్‌లో ఆసీస్‌పై ప్రతీకార విజయం సాధించాలనుకున్నాం. మా చివరి సూపర్ 8 మ్యాచ్‌లో కలిసి కట్టుగా చెలరేగాం అని హిట్‌మ్యాన్ వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. బలమైన పేస్ తో 92 పరుగులతో రాణించిన అతడు టీమ్ సక్సెస్ లో కీ రోల్ ప్లే చేశారు. తర్వాత సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లిన రోహిత్ సేన కప్‌ను ఎగరేసుకుపోయింది. ఉత్కంఠ రేపిన టైటిల్ పోరులో విరాట్ కోహ్లీ అర్ధ శతకంతో మెరవగా.. జస్ప్రీత్ బుమ్రా సంచలన బౌలింగ్‌తో రాణించాడు. 177 పరుగుల ఛేదనలో హెన్రిచ్ క్లాసెన్ అర్ధ శతకంతో దక్షిణాఫ్రికా గెలుపు దిశగా దూసుకెళ్తున్న వేళ బుమ్రా మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కాసేపటికే పాండ్యా ఓవర్లో డేవిడ్ మిల్లర్ ఆడిన బంతిని బౌండరీ లైన్ వద్ద సూర్యకుమార్ యాదవ్ అద్భుత రీతిలో అందుకున్నాడు. బార్బడోస్ గడ్డపై టీ20 ట్రోఫీ గెలుపొందిన తర్వాత రోహిత్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. కోహ్లీ వీడ్కోలు పలుకుతున్నట్టు చెప్పిన కాసేపటికే తాను కూడా పొట్టి ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాదు ఇంగ్లండ్ పర్యటనకు ముందే టెస్టులకూ గుడ్ బై చెప్పేసి అందర్నీ షాక్‌కు గురిచేశాడు రోహిత్.



# సూర్యకుమార్ యాదవ్ కు సర్జరీ కంప్లీట్

గత కొంతకాలంగా స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడుతున్న టీమ్ఇండియా టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు జర్మనీలోని మ్యూనిచ్ నగరంలో విజయవంతంగా శస్త్రచికిత్స జరిగింది. అతడు ఈ విషయాన్ని తన ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్ లో షేర్ చేసుకున్నారు. సూర్యకుమార్ యాదవ్ కొంతకాలంగా పొత్తికడుపులో కుడివైపున స్పోర్ట్స్ హెర్నియాతో బాధ పడుతున్నాడు. ఆపరేషన్ కోసం రీసెంట్ గా జర్మనీ వెళ్లాడు. తాజాగా శస్త్రచికిత్స ముగిసి, కోలుకుంటున్నాడు. ఈ విషయాన్ని అతడు తన సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. అలాగే రెండు వారాల్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసం ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఆయన షేర్ చేసుకున్న పోస్ట్ లో కుడివైపు పొత్తికడుపు ప్రాంతంలో స్పోర్ట్స్ హెర్నియాకు శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్నాను. త్వరగా మైదానంలోకి రావాలని ఉంది అని ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టాడు. సూర్యకుమార్ యాదవ్‌కు ఇది మూడో సర్జరీ. 2023లో మడమకు ఆపరేషన్ జరిగింది. 2024లోనూ హెర్నియాకు శస్త్రచికిత్స నిర్వహించారు. సూర్యకుమార్ ఐపీఎల్ 2025లో ముంబయి ఇండియన్స్‌ను ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో కీ రోల్ ప్లే చేశారు. ఈ సీజన్ లో సూర్యకుమార్ యాదవ్ 717 పరుగులు సాధించాడు. ఓపెనర్ కాని బ్యాటర్ ఐపీఎల్ టోర్నమెంట్‌లో చేసిన అత్యధిక పరుగులు ఇవే. అలాగే టీ20ల్లో వరుసగా 16 సార్లు 25 కంటే ఎక్కువ స్కోర్లు చేసి రికార్డ్ సృష్టించాడు. ఈ ఐపీఎల్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గానూ నిలిచాడు.



# 4 ఏళ్లుగా టీమిండియాకు దూరం..పృథ్వీ షా

కొంతమందిలో ఎంత టాలెంట్ ఉన్నా ప్లేయర్స్ అనుకున్న స్థాయికి ఎదగలేరు. టైమ్ కలిసి రాకపోవడం, కొన్ని స్వయంగా చేసుకున్న మిస్టేక్స్.. లాంటివి ప్లేయర్లను రేసులో వెనుకపడేలా చేస్తుంటాయి. అలా అనుకున్న రేంజ్‌కు చేరుకోని క్రికెటర్లలో టీమిండియా ఓపెనర్ పృథ్వీ షా ఒకడు. అతనిలో అంతులేని టాలెంట్ ఉన్నప్పటికీ ఇండియన్ టీమ్ లో తన స్థానాన్ని పదిలం చేసుకోలేకపోయాడు షా. 4 ఏళ్ల కిందట మెన్ ఇన్ బ్లూకు దూరమైన అతడు.. డిసిప్లిన్‌ను ఫాలో అవ్వకపోవడం, అధిక బరువు, ఫామ్ లేమి ఇలాంటి ప్రాబ్లెమ్స్ వల్ల ఐపీఎల్ నుంచీ కనుమరుగయ్యాడు. అయితే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ చెప్పిన ఒక్క మాటతో తిరిగి భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు అతడు రెడీ అవుతున్నారు. గతంలో ఏ దారిలో నడిచావో తిరిగి అదే తోవలోకి వచ్చేయ్ అంటూ సచిన్ తనకు విలువైన సలహా ఇచ్చాడని పృథ్వీ షా తెలిపాడు. క్రికెటర్‌గా నా ప్రయాణం సచిన్ సార్‌కు తెలుసు. అర్జున్ టెండూల్కర్‌తో నాకు 8 ఏళ్ల వయసు నుంచి సాన్నిహిత్యం ఉంది. మేం చాలా మంచి స్నేహితులం. ఇద్దరం ఒకే చోట ప్రాక్టీస్ కూడా చేశాం. సచిన్ సార్‌తోనూ నాకు అనుబంధం ఉంది. నేను కమ్ బ్యాక్ ఇవ్వగలనని ఆయన నమ్ముతున్నారు. సరైన దారిలోకి మళ్లీ వచ్చేయ్ అని సూచించారు. రాబోయే కొన్నేళ్లలో అద్భుతం జరుగుతుందని ఆశిస్తున్నానని పృథ్వీ షా చెప్పుకొచ్చాడు. కాగా, ముంబై టీమ్ తరఫున ఆడుతూ వస్తున్న ఈ బ్యాటర్.. అక్కడ సరైన అవకాశాలు దొరకకపోవడంతో టీమ్ మారాలని డిసైడ్ అయ్యాడు. ఈ మేరకు తనకు ఎన్‌వోసీ ఇవ్వాలని ఎంసీఏకు అతడు దరఖాస్తు చేసుకున్నాడు. మరి ముమ్మందు పృథ్వీ షా కెరీర్ ఎటు వైపుకు వెళ్తుందో చూడాలి.



# పంత్‌ని ధోనీతో కాదు.. కోహ్లీతో పోల్చాలి: అశ్విన్

టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ పై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో పంత్ రెండు సెంచరీలు చేసిన సంగతి తెలిసిందే. పంత్ తన శతకాలను డబుల్ సెంచరీలుగా మార్చాలని కోరాడు. టెస్టుల్లో శరీరం అలసిపోతుందని, శతకం చేసిన తర్వాత ఫ్రంట్ ఫ్లిప్ కొట్టి సంబరాలు చేసుకోవద్దని రిక్వెస్ట్ చేశాడు. లీడ్స్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన తర్వాత సోమర్‌సాల్ట్ విన్యాసం చేస్తూ పంత్ వినూత్నంగా సంబరాలు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీపై శతకం చేసినప్పుడు కూడా పంత్ ఇలానే సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆయన మరిన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. టీమిండియా బ్యాటర్లు ప్రతి ఇన్నింగ్స్ లోనూ ఒక విషయంపై దృష్టి పెట్టాలి. అదేంటంటే.. పరుగులు సాధించడం కంటే కూడా వీలైనంత ఎక్కువసేపు క్రీజులో ఉండాలి. ఎక్కువ సమయం క్రీజులో ఉండి ఇంగ్లాండ్ జట్టు ఫీల్డింగ్‌లో అలసిపోయేలా చేయాలి. ఓటమికి భయపడాల్సిన పనిలేదు. రెండో టెస్టులో గెలిచి సిరీస్ బ్యాలెన్స్ చేయగల సత్తా టీమిండియాకు ఉంది. అయితే, ఇంగ్లాండ్ వ్యూహాలను సరిగ్గా అర్థం చేసుకుంటేనే ఇది సాధ్యమవుతుంది. లేదంటే సిరీస్ తొందరగానే మన నుంచి చేజారిపోవచ్చు. ఐదో రోజు వరకు బ్యాటింగ్ చేయాలి. లేకపోతే కథ ముగిసిపోతుంది. ఐదో రోజు ఎంత పెద్ద లక్ష్యాన్నైనా ఛేదిస్తామని ఇంగ్లాండ్ జట్టు చెప్పింది. కాబట్టి.. ఈ విషయాన్ని మన బ్యాటింగ్ లైనప్ గుర్తుంచుకోవాలి. ప్రత్యర్థికి తక్కువ సమయం ఇచ్చి పెద్ద టార్గెట్ ముందుంచాలి. రిషభ్ పంత్‌ని ధోనీతో సరిపోల్చడం కరెక్ట్ కాదు. ఎందుకంటే పంత్ ఎక్కువసార్లు ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయలేదు. అతడిని విరాట్ కోహ్లీలాంటి వారితో పోల్చాలి. అతడు మెయిన్ గా బ్యాటర్ కావడమే ఇందుకు కారణం. అంతేకాకుండా ఇంకా చాలా కెరీర్ ఉంది. బంతి లైన్, లెంత్‌ని ముందుగానే అంచనా వేసి ప్రత్యేకమైన షాట్లు ఆడతాడు. ఈ స్పెషల్ స్కిల్స్ ఉన్న అరుదైన ప్లేయర్స్ లో రిషబ్ పంత్ ఒకరు అని అశ్విన్ కామెంట్ చేశారు.






# వార్ 2లో కియారా సాలిడ్ పోస్టర్ రివీల్

పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ వార్ 2 నుండి ప్రమోషన్స్ షురూ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ యాక్ట్ చేయడంతో మరింత బజ్ క్రియేట్ అయ్యింది. హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న క్రమంలో సినిమా మీద అటు బాలీవుడ్, ఇటు సౌత్ ఇండియాలోనూ మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యింది. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించడంతో ఈ సినిమా ఓవరాల్ గా భారీ హైప్ ను సొంతం చేసుకుంది. ఇక ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ తన గ్లామర్ షోతో ఒక్కసారిగా మంచి హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇక లేటెస్ట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన సాలిడ్ పోస్టర్స్ లో కియారా నుంచి మరో సర్ప్రైజ్ అని చెప్పవచ్చు. టీజర్ తో ఆమె కేవలం గ్లామర్ కి మాత్రమే పరిమితం అనుకుంటే ఇపుడు పోస్టర్ తో తన నుంచి ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ భారీ సినిమా రానున్న ఆగస్ట్ 14న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించడంతో సినిమా ఖచ్చితంగా వరల్డ్ వైడ్ కలెక్షన్స్ చేస్తుందని సినిమా టీమ్ నమ్ముతుంది. మరి ఈ సినిమా ఎలాంటి సక్సెస్ ను అందుకుంటుందో చూడాలి.

# కన్నప్ప టీమ్‌కి మంచు మనోజ్ ఆల్ ది బెస్ట్.. ట్విస్ట్ ఏంటంటే?





మంచు విష్ణు, మోహన్ బాబు, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్ మెయిన్ క్యారెక్టర్స్ లో యాక్ట్ చేసిన ఆధ్యాత్మిక సినిమా కన్నప్ప. ఈ సినిమా రేపు ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఈ సినిమా సూపర్ సక్సెస్ అవ్వాలని సెలెబ్రిటీలు ట్వీట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో మంచు మనోజ్ కన్నప్ప టీంకి ఆల్ ది బెస్ట్ చెప్పడం హాట్ టాపిక్ గా మారింది. మంచు మనోజ్ తన ట్వీట్‌లో, కన్నప్ప టీమ్‌కు నా శుభాకాంక్షలు. ఈ సినిమా కోసం మా నాన్నగారు, ఆయన టీమ్ ఎన్నో సంవత్సరాలుగా ఎంతో ప్రేమతో, అంకిత భావంతో పనిచేశారు. ఈ సినిమా అద్భుతమైన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అదే విధంగా నా లిటిల్ చాంప్స్ అరియానా, వివియానా, అవ్రామ్ లు వీరు మంచు విష్ణు పిల్లలు కాగా.. వీరు సిల్వర్ స్క్రీన్ పై మంచి మెమరీస్ ను షేర్ చేసుకోవడం తాను చూడాలని చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇక తనికెళ్ల భరణి గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, తనికెళ్ల భరణి గారి జీవితకాల స్వప్నం రేపు సాకారం కాబోతున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అంటూ మనోజ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. అంతే కాకుండా, ఈ సినిమాలో నటించిన ఎంతోమంది సినీ నటులకు కూడా మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. మంచి మనసు ఉన్న ప్రభాస్ గారికి, ప్రముఖ నటులు అయిన మోహన్‌లాల్ గారికి, అక్షయ్ కుమార్ గారికి, ప్రభుదేవా గారికి, ఈ సినిమాను ప్రేమతో, నమ్మకంతో ఆదరించిన ప్రతి ఒక్కరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరందరూ వెండితెరపై ప్రకాశించడం చూడాలని ఎంతో ఇంట్రెస్టింగ్ గా వెయిట్ చేస్తున్నానని తన పోస్ట్ లో రాసుకొచ్చారు. ఈ ప్రయాణాన్ని పరమశివుడు తేజస్సు, ప్రేమతో ఆశీర్వదించాలి అని తెలిపాడు. అయితే, ఈ ట్వీట్‌లో మనోజ్ తన తండ్రి, విష్ణు పిల్లలు, సినిమాలో నటిస్తున్న యాక్టర్స్ గురించి చెప్పినా.. ఎక్కడా తన అన్నయ్య అయిన మంచు విష్ణు పేరును ఎక్కడా మెన్షన్ చేయకపోవడమే ఇప్పుడు హైలెట్ అవుతుంది. దీంతో వీరిద్దరి మధ్య అపోహలు ఇంకా తొలగిపోలేదు అనే చర్చ జరుగుతుంది.

# అదిదా క్రేజ్ అంటే.. రష్మిక నుంచి సోలో సినిమా..

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. ప్రజంట్ పాన్ ఇండియా లెవెల్ నేషనల్ క్రష్ గా ఫేమ్ సంపాదించుకుని భారీ హిట్స్ తో కెరీర్ లో ముందుకు దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా. ఆమె రీసెంట్ గా చేసిన వరుస సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ గా మారుతున్నాయి. ఛావా, కుబేర లాంటి సినిమాలు సూపర్ హిట్ గా తన అకౌంట్ లోకి చేరుతున్నాయి. బాలీవుడ్ లో యానిమల్ మూవీతో ఆమె పేరు మార్మోగిపోయింది. ఛావాలో ఆమె పాత్రకు విమర్శకుల నుండి కూడా ప్రశంసలు దక్కాయి. ఆమె అందం, అభినయంతో యావత్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. రీసెంట్ గా వచ్చిన కుబేర మూవీలో సమీరా క్యారెక్టర్ లో జీవించేసింది. మరి ఇప్పుడు తన నెక్స్ట్ సినిమాగా ఒక సోలో సినిమా అనౌన్స్ చేసింది. ఒక ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ని రేపు జూన్ 27 ఉదయం 10 గంటల 8 నిమిషాలకి రివీల్ చేస్తున్నట్టుగా తెలిపింది. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే ఎదోఏదో పీరియాడిక్ వారియర్ డ్రామాలా అనిపిస్తుంది. మరి దీనిపై మరిన్ని డీటెయిల్ తెలియాలి అంటే రేపటి వరకు ఆగాల్సిందే. ఇక ఈ సినిమాని యూనిఫార్ములా ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అంతేకాకుండా ఈ సినిమాతో రష్మిక కెరీర్ టర్న్ అవ్వడం పక్కా అనిపిస్తుంది.



## లెనిన్ నుంచి శ్రీలీల ఔట్..

# క్లారిటీ?



టాలీవుడ్ లో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన చాలా తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక స్పెషల్ ఫేమ్ ను సంపాదించుకున్న హీరోయిన్ శ్రీలీల ప్రజంట్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారింది. గ్లామర్ తో పాటు డాన్స్‌లోనూ తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకుంటూ.. యూత్‌లో స్పెషల్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. రీసెంట్ గా పలు పెద్ద ప్రాజెక్టుల్లో భాగమవుతుండడంతో ఆమె డేట్స్ కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. ఈలోగా అఖిల్ అక్కినేని హీరోగా యాక్ట్ చేస్తున్న లెనిన్ సినిమాలో ఆమె హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యింది. ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా మంచి బజ్ క్రియేట్ చేసింది. మురళి కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఒక మాస్ డిఫరెంట్ లవ్ స్టోరీగా రానుంది. అయితే హీరోయిన్ శ్రీలీల ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్టు టాక్ వినిపిస్తుంది. అఖిల్ శ్రీలీల కాంబినేషన్ అనగానే ఓ స్పెషల్ ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యింది. అయితే ఇప్పుడు ఆమె వెనక్కి అడుగు వేయడంతో అసలు దీనికి కారణం ఏమయ్యుంటుందా అనే క్వశ్చన్ తలెత్తుతుంది. నిజానికి ఈ సినిమాను వదలాల్సి వచ్చిన కారణం షెడ్యూల్ క్లాష్ అని తెలుస్తోంది. ప్రస్తుతం శ్రీలీల పవన్ కల్యాణ్‌తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్ అనే భారీ ప్రాజెక్ట్ లో యాక్ట్ చేస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో చాలా స్పీడ్ గా జరుగుతోంది. అదే సమయంలో లెనిన్ సినిమాకూ షూటింగ్ షెడ్యూల్ ఫిక్స్ కావడంతో, రెండు సినిమాలకు ఒకేసారి డేట్స్ ఇవ్వడం ఆమెకు సాధ్యం కాలేదు. ఈ క్రమంలోనే ఆమె లెనిన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని తెలిసింది. శ్రీలీల ఈ నిర్ణయంతో కొంచెం నిరుత్సాహపడిందన్నా, లెనిన్ టీమ్ మాత్రం ఆమె నిర్ణయానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆమె పరిస్థితిని అర్థం చేసుకుని సానుకూలంగా రెస్పాన్డ్ అయ్యారట. ఫస్ట్ నుంచి ఆమె ప్రొఫెషనలిజాన్ని మెచ్చుకున్న టీమ్, ఈ నిర్ణయాన్ని స్వీకరించి, కొత్త హీరోయిన్ ను సెలెక్ట్ చేయాలని డిసైడ్ అయ్యారట. ఇక భాగ్య శ్రీ బోర్సేను ఈ సినిమాలో హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తుంది. మరి ఈ విషయంలో టీమ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# పెద్ది కోసం బుచ్చిబాబు సాలిడ్ ప్రయోగం




మెగా ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు ఎంతో ఇంట్రెస్టింగ్ గా వెయిట్ చేస్తున్న సినిమా అంటే అది పెద్ది అనే చెప్పాలి. ఈ సినిమాకు ముందు రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌తో ఆడియన్స్ తీవ్రంగా నిరాశపరిచారు. దీంతో ఎలాగైనా సరే నెక్స్ట్ తన సినిమా తన ఫ్యాన్స్ ను మెప్పించాలని చాలా కష్టపడుతున్నారు. దీంతో కసి మీద ఉన్న రామ్ చరణ్ పెద్ది సినిమా కోసం డే అండ్ నైట్ కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్ స్టార్టింగ్ లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ ను దర్శకుడు బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చిన బుచ్చిబాబు అందరి దృష్టిని ఆకర్షించాడు. మొదటి సినిమాతోనే వంద కోట్లకు మించిన వసూళ్లు రాబట్టడంతో బుచ్చిబాబు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాడు. ఆయన దర్శకత్వంలో నటించేందుకు స్టార్ హీరోలు ఆసక్తి చూపించారు. ఉప్పెన విడుదల అయిన వెంటనే ఎన్టీఆర్‌తో సినిమాను చేసే అవకాశంను బుచ్చిబాబు దక్కించుకున్నాడు. కొన్ని కారణాల వల్ల సినిమా లేట్ అవుతూ వచ్చింది. దాంతో ఎన్టీఆర్‌తో సినిమాను పక్కన పెట్టి రామ్ చరణ్‌తో సినిమాను మొదలు పెట్టాడు. చరణ్ తో మూవీ కోసం దాదాపు ఏడాది వెయిట్ చేసిన బుచ్చిబాబు ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో సినిమాను ప్లాన్ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. తన గురువు సుకుమార్ నుంచి అన్ని గుణాలను, సుగుణాలను పుణికి పుచ్చుకున్న బుచ్చిబాబు ఫిల్మ్ మేకింగ్ విషయంలోనూ అదే మార్క్ చూపిస్తున్నాడు. అందుకే తన మొదటి సినిమాలో లేని స్పెషల్ సాంగ్ ను రామ్ చరణ్‌తో రూపొందిస్తున్న పెద్ది సినిమాలో పెట్టబోతున్నాడట. ఈ సినిమాకు ఏ ఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. రెహమాన్ ఇప్పటికే ఒక ప్రత్యేకమైన పాట కోసం ట్యూన్ రెడీ చేశాడని, రాబోయే రోజుల్లో అత్యధికంగా వినిపించే పాటగా పెద్ది ఐటెం సాంగ్ నిలవబోతుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. రామ్ చరణ్‌కు జోడీగా అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ దేవర తర్వాత మరో భారీ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న నేపథ్యంలో బాలీవుడ్‌కు చెందిన మరో స్టార్ హీరోయిన్‌తో ఈ సినిమాకి ఐటెం సాంగ్ చేయించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే బుచ్చిబాబు మనసులో ఒక హీరోయిన్ పేరు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ హీరోయిన్ ఎవరు, ఎప్పుడు ఆ స్పెషల్ సాంగ్ షూటింగ్ చేస్తారు అనేది తెలియాల్సి ఉంది.